
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 29, అక్టోబర్ 2025 | 16 పేజీలు




## ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి

సమీక్ష సమావేశంలో ఎస్పీ నరసింహ





అంతటా అప్రమత్తం

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చర్యలు

నేలకొరుగుతున్న వరి పైర్లు

పొలాలు ఆరిన తర్వాతే వరి కోతలు

రైతులకు కోలుకోలేని దెబ్బ

# వీడని వాన

సూర్యాపేట, నల్లగొండ జిల్లాలలోని పలు ప్రాంతాలలో రైతులను తుఫాన్ వెంటాడుతుంది. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నల్గొండ జిల్లాలోని నకిరేకల్, నల్లగొండ, మిర్యాలగూడ తదితర నియోజకవర్గాలలో కూడా ఈ తుఫాను ప్రభావము చోటుచేసుకుంది. జిల్లా కలెక్టర్లు పలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తగలకుండా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులతో, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మంగళవారం

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వీడని వర్షంతో అన్నదాత తీవ్రంగా నష్టపోతున్నారు. మెంథా తుఫాన్ ప్రభావం వరి పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. ఇప్పటికే నాలుగైదు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరి పొలాల్లో నీరు చేరి వరి కోతలు కోయలేని పరిస్థితి ఏర్పడింది. పలుచోట్ల వరి పైర్లు నేలకొరిగాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు ఐకెపి అధికారులు తీసుకుం టున్నారు. ధాన్యంపై పట్టాలను కప్పి తడవ కుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మరో 48 గంటలు మెంథా తుఫాన్ ప్రభావము ఉంటుందని అధికారులు పేర్కొనడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. అంతట అప్రమత్తమ య్యారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. తుఫాన్ ప్రభావానికి తడవకుండా అధికారుల ఆదేశాల మేరకు కేంద్రాల నిర్వహకులు చర్యలు చేపట్టారు.



2 లో..

## రోగులకు మెరుగైన.. వైద్య సేవలందించాలి



జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**రామన్నపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు, వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. అనధికారికంగా విధులకు హాజరు కాని వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. మంగళవారం రామన్నపేట ఏరియా



## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

2వ పేజీలో..

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.

ధాన్యం కుప్పల వైపు వర్షపు నీరు రాకుండా కాలువలు తీసి నీటిని మళ్లించాలని

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

2వ పేజీలో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.




కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

# వీడని వాన

**(మొదటి పేజీ తరువాయి..)**

జూజిరెడ్డిగూడెం, అర్వపల్లి మండలాలలోని పలు గ్రామాల్లో ధాన్యము కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ధాన్యం తడవకుండా తీసుకో వాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సంబంధిత అధికా రులు కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్నారు. నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా రెండు రోజులుగా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ ధాన్యం తగలకుండా చూసుకోవాలని సూచనలు చేస్తున్నారు. ఈ వానాకాలం ఆశించిన దానికంటే ఎక్కువ ఎకరాల్లో వరి సాగు చేశారు. సూర్యాపేట జిల్లాలో 4.30 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఆశించిన పంట దిగుబడి పొంది ప్రయోజనం పొందుతామని ఆశించిన రైతులకు నిరాశ ఎదురైంది. వరిపైర్లు నేల వాలడం గిట్టుబాటు ధర లభించక నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. జూలై, ఆగస్టు మాసాల్లో భారీ వర్షాలకు వేసిన వరి నాట్లు అన్ని వరద ప్రవాహానికి కొట్టుకు పోయాయి. వరి పొలాల్లో ఇసుకమేట వేసింది. వరద నీరు వరి పొలాలపై ప్రవహించటంతో తిరిగి రైతులు నాట్లు వేశారు. దీంతో పెట్టుబడి కూడా పెరిగింది. ఆశించిన వర్షాలు కురిసి సకాలంలో వానాకాలం వరి సాగు చేసిన రైతులు మంచి పంట దిగుబడి వస్తుందని ఆశించారు. కానీ వరి కోతల సమయంలో తుపాను ప్రభావంతో కోలుకోలేని దెబ్బ తగిలిందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం కూడా ఈసారి ఆశించిన దాని కంటే ఎక్కువ వరి ధాన్యం ఉత్పత్తి అవుతుందని ఆలోచనతో ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. అనుకున్న ప్రకారమే కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతముతో ప్రారంభించాల్సిన కొనుగోలు కేంద్రాలను తాత్కాలికంగా నిలిపివేశారు. వర్షాల ప్రభావం తగ్గగానే మిగిలిన కేంద్రాలను ప్రారంభించనున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి ప్రతి సంవత్సరం రైతులు ఏదో ఒక ప్రతిభంధకంతో ఇబ్బందులు పడుతున్నారు. వరి కోతలు కోసే సమయానికి అకాల వర్షాలు కురవడం, తుఫాను రావడం రైతుల నడ్డి విరుస్తున్నాయి.

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అన్నారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. మంగళవారం ఆమె కట్టంగూరు మండలం, ఐటిపాముల, కట్టంగూరు, రెడ్డి కాలనీలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమశాతం సరిగా ఉంటే తాలు, తరుగు వంటివి లేకుండా ఉంటే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఎక్కడైనా హమాలీల కొరత ఉంటే ఎక్కువ మందిని ఏర్పాటు చేసి వెంటనే ధాన్యం మిల్లులకు వెళ్లేలా చూడాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. మొంతా తుఫాన్ దృష్ట్యా రైతులు వర్షాలు తగ్గేవరకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా మిల్లర్లు, లేదా లారీల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,డిఆర్డిఒ వై. శేఖర్ రెడ్డి, డిసిఒ పత్యా నయ్క్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్స వంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సరియైన రీతిలో ప్రజలకు చేరే విధంగా అధి కారులు పారదర్శకతతో, బాధ్యతగా విధులు నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని కలెక్టర్ సూచించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ క్షేత్రస్థాయిలో అధికారులు విధి నిర్వహణలో ఏమైనా తప్పు చేసిన, లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు జరిగిన లోతుగా విచారించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధికారులు భాద్యతతో నిజాయితీగా, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మంచిగా సేవ చేయాలని కోరారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 14432 గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. తదుపరి విజిలెన్స్ పోస్టర్ ను ఆవిష్కరించి అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామరావు, విజిలెన్స్ అధికారులు దశరథ, రాంబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి మంగళవారం ఎంత మంది సిబ్బంది విధులకు హాజరు అయ్యారని రిజిస్టర్ ను పరిశీలించారు. విధులకు అనధికార గైర్హాజర్ అయిన ఆయుర్వేదిక్ డాక్టర్ ను సస్పెండ్ చేస్తూ మిగతా వైద్యులకు షోకాస్ నోటీసులు జారీ చేసున్నట్లు వారు తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు మొత్తం కలియ తిరిగి వార్డులను, పరిసరాలను, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందినిఆదేశించారు. వైద్యులు అందరూ రోజు విధులకు హాజరు కావాలని నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు మంచిగా వైద్యం అందిస్తున్నారా, సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో వర్షం నీరు నిలువ ఉండడంతో నీరు బయటకు వెళ్లేలా మార్గం ఏర్పాటు చేయాలని తహాసీల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ చిన్ను నాయక్, తాసిల్దార్ లాల్ బహదూర్, వైద్యులు శ్రీనివాస్, వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ ఎత్తు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరే అవకాశం ఉండటంతో అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు, వంతెనలు, చెరువులు, వాగులు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అవసరమైతే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల, చెట్లు కూలిన ప్రదేశాల్లో ప్రజలు చేరరాదని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వరి పంట కోతలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైతులు రాబోయే రెండు మూడు రోజులపాటు కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించి, ఎత్తయిన ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. కోసిన పంటపై టార్పాలిన్ లేదా ఇతర కవర్లతో కప్పి వర్షపు నీరు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంటను నష్టపోకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. పంట నిల్వ కేంద్రాల వద్ద నీరు చేరకుండా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# ఆన్లైన్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాలను (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆన్లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. పోలీసులు వినియోగించేఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిలాలు శ్రమించే తీరు, పనివిధానం, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యలు మాదకద్రవ్యాలను జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండ్లర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్, ఐటి కోర్ టీమ్ హేమనాథ్ పాల్గొన్నారు.

# మరో రోజు దిశ సమావేశం నిర్వహణ

## ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

## ఖమ్మం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి

**ఖమ్మం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**



దిశ సమావేశం మరో రోజు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాం రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాం రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖపై గత దిశ సమావేశం లో తీసుకున్న నిర్ణయాల అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరో రోజు దిశ సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు గరిడేపల్లికి ఎస్పి రాక...

*గరిడేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

సేఫ్ జోన్ దిశగా హుజూర్నగర్ సర్కిల్ ను తీర్చిదిద్దుతున్నట్లు హుజూర్నగర్ సిఐ చరమందరాజు తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో జరుగుతున్న ఆధునికరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లను క్రైమ్ రేట్ తగ్గే విధంగా రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాలకు అనుగుణంగా సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల శివారులో సుమారు 200 సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హుజూర్నగర్ పట్టణంలో 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 60 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని మిగిలిన 40 సీసీ కెమెరాలను అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మఠంపల్లి మండల కేంద్రంలో 35 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా అదనంగా మరో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో అత్యధికంగా గరిడేపల్లి మండలంలో 57 కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాలకవీడు మండలంలో 35 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో 10 కెమెరాలు పనిచేస్తున్నాయని వాటితో పాటు అదనంగా 25 సీసీ కెమెరాలు నూతనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల పట్టణంలో 40 కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా మరో 25 కెమెరాలు అదనంగా ఏర్పాటు



చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీస్ శాఖ ఆర్థిక సహాయంతో హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో 150 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా దాతల సహకారంతో అదనంగా 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో 200 సీసీ కెమెరాలతో సేఫ్ హుజూర్నగర్ గా మారనున్నట్లు వివరించారు. సీసీ కెమెరాలతో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలను నివారించే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా గరిడేపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలో ఉన్న యూటర్న్ మూసి వేయటం జరిగిందన్నారు. ఈ యూటర్న్ వద్ద ఇటీవల అధికంగా ప్రమాదాలు చోటుచేసుకుని కొంతమంది చనిపోయారని ఆయన గుర్తు చేశారు. గరిడేపల్లి మండలంలో మూడు ప్రమాదకరమైన ప్రాంతాలను గుర్తించామని అత్యధికంగా ప్రమాదాలు జరిగిన ప్రాంతాన్ని హాట్ స్పాట్ గా చూస్తామని ఆయన తెలిపారు. ఈ మూడు హాట్ స్పాట్ ల ప్రాంతాల్లో స్టాపర్స్తో జిగ్ జాగ్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సిసి కెమెరాలతో హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో నేరాలను నియంత్రించి అవకాశం ఉంటుందని



ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రాల్లోనే కాకుండా మఠంపల్లి మండల పరిధిలోని రఘునాథపాలెం, పెదవీడు, బిల్ నాయక్ తండ గ్రామంలో అదనంగా 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు ఎస్ఐ చలికంటి నరేష్ కృషి చేశారని తెలిపారు. పోలీస్ స్టేషన్లో అదనంగా రెండు ప్రత్యేక రూములను ఏర్పాటు చేయడమే గాక, స్టేషన్ ఆవరణలోని గ్రౌండ్ ను ప్రత్యేకంగా స్టేషన్కు వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా రూపొందించినట్లు తెలిపారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ను బుధవారం జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించేందుకు వస్తున్నట్లు తెలిపారు. నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు చేపడుతున్న వివిధ పనులకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను ఆ మండల ప్రజలందరూ వారి పోలీస్ స్టేషన్ గా గుర్తించాలని ఆయన కోరారు. అధికారులు ఉద్యోగాల నిమిత్తం పోలీస్ స్టేషన్లకు వస్తారని కొన్ని నెలల తర్వాత బదిలీపై వెళ్తారని, పోలీస్ స్టేషన్ మాత్రం ఆ మండల ప్రజలకు శాశ్వతమైనదని తెలుసుకోవాలన్నారు. ప్రజల రక్షణ కోసం, నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు తీసుకునే చర్యలకు, నిర్ణయాలకు ఆయా మండల ప్రజలు దాతలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అర్వపల్లి, రామన్నగూడెం గ్రామంలో దొంగల హల్చల్ బంగారం చోరీ

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్28(ప్రభాత వార్త )*

జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం, అర్వపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి నిద్రిస్తున్న ఇంటిలో దొంగలు 1గంట సమయంలో మేకల రాంబాబు ఇంటి ముందు గడియ తీసి బీరువాలో వున్న మూడు తులాల నెక్లెస్ తీసుకొని వేరే బీరువా తలుపులు పగులకొట్టడానికి ప్రయత్నించే క్రమంలో వారి భార్య కుమార్తె లేచి అరుస్తూ పట్టుకొనే క్రమంలో తప్పించికొని పారిపోయారు. ఒక వ్యక్తి ఇంటి లోపలి రాగ ఇంకొక వ్యక్తి ఇంటి బయట బైక్ తో ఉన్నట్లుఎదురుగా వున్న సీసీ కెమెరాలో రికార్డు అయింది. కానీ వాళ్ళు సీసీ కెమెరాలో పడకుండా చాలా జాగ్రత్త పడ్డారు. అదే రాత్రి రామన్నగూడెం గ్రామానికి చెందిన సక్కుబాయి ఇంటిలో రెండు తులాల బంగారం చోరీ జరిగింది. ఈ రెండు ఒకే బృందం చేసినట్లు అనుమానిస్తున్నారు. రాంబాబు అతని కుమార్తె వివాహం కొరకు లోన్ పెట్టుకొని బంగారు చేయించి ఇంటిలో పెట్టుకొంటే దొంగతనం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనలో వున్నారు. ఏ విధంగానైనా దొంగలను పట్టుకొని బంగారం రికవరీ చేయాలని పోలీస్ వారిని కోరారు

# ఇంటిపేరు మార్చారంటూ మహిళ నిరసన

*హుజూర్ నగర్ టౌన్,అక్టోబర్ 28: ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మంగళ వారం దొంతిరెడ్డి వెంకమ్మ తన ఇంటిపేరు తెలియకుండా మా ర్చారని బైఠాయించి ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలి టీ పరిధిలోని ఇంటి నెంబర్ 450 తన భర్త దివంగత దొంతిరెడ్డి సీతారాం రెడ్డి తండ్రి నర్సిరెడ్డి పేరున నమోదై ఉందని, 2019 లో నా భర్త సీతారాం రెడ్డి ఆ ఇంటిని వీలునామా దస్తావే జు ద్వారా తన పేరు రాశారని, 2022 అక్టోబర్ 26న తన భర్త మరణించ గా, తన అనుమతి లేకుండానే సదరు ఇంటిని నా చిన్నకోడలు దొంతిరెడ్డి లక్షి ్మ పేరు మీద మున్సిపల్ అధికారులు ముడుపులు తీసుకుని పేరు మార్చి ఆమె పేరు రికార్డులలో నమోదు చేశారని దివంగత సీతారాం రెడ్డి భార్య వెంకమ్మ ఆరోపించారు. ఈ విషయంలో సమాచారం కొరకు 2025 జూలై 28న సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) ద్వారా సంబంధిత సమాచారం కోరినా, నేటి వరకు సమాధానం ఇవ్వక పోవడంతో ఇబ్బంది పెడు తున్న విషయంలో న్యాయం కోసం నిరసనకు దిగినట్లు ఆమె తెలిపారు. మున్సిపల్ అధికారు ల అక్రమాలపై ఉన్నత అధికారు లు తగిన చర్యలు తీసుకోవాలని వెంకమ్మ డిమాండ్ చేశారు. ఈ విషయంలో మున్సిపల్ కమిషన ర్ కే శ్రీనివాసరెడ్డిని వివరణ కోర గా ఇంటి పేరు మార్చిన విషయం తన దృష్టికి రాలేదని ఫిర్యాదును పరిశీలించి విచారణ జరుపుతా మని తెలిపారు. సమాచార హ క్కు చట్టం నిబంధన క్రింద కోరిన సమాచారం అందిస్తామని అన్నా రు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవా*

ధ్యాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆయన అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం తుర్కపల్లి మండలం పిఏసిఎస్ ఆధ్వర్యంలో ముల్కలపల్లి, పెద్దతండ, ఐకెపి ఆధ్వర్యంలో తుర్కపల్లి, వెంకటాపురం, దత్తాయ పల్లి, ఇబ్రహీంపురం, గంధ మల్ల వాసాలమర్రి, పల్లెపహాడ్, చిన్న లక్ష్మాపురం గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులు ధాన్యాన్ని మంచి ధరను పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దేశ నాయక్ డైరెక్టర్ పట్టు నాయక్,, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ముత్యాలు, మాజీ



ఎంపీటీసీలు సంతోష భాస్కర్ రెడ్డి ,వనజ హనుమంత రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, ఏఈవోలు ,పంచాయతీ కార్యదర్శులు, పిఏసిఎస్ సీఈవోలు నారా రమేష్, బోరెడ్డి జనార్దన్ రెడ్డి, ఏపిఎం రమణ, మండల సమైక్య అధ్యక్షురాలు, సీసీలు, గ్రామ సంఘ బంధం అధ్యక్షులు, విబికేలు, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# చేనేత కార్మికుడి ఆత్మహత్య

*కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త,*

భార్య అనారోగ్యంతో మృతి చెందటంతో మనస్థాపానికి గురైన ఓ చేనేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండలం లోని అయిటిపాముల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన సంగిశెట్టి శేఖర్(65) భార్య పద్మ రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందినది. దీంతో మనస్థానికి గురైన శేఖర్ తాగుడుకు బానిసయ్యాడు. మృతుడి ఇద్దరు కుమారులు. కుమార్తె ఉన్నారు. వృతి రిత్యా శేఖర్ కుమారులు నల్లగొండలోని ఆర్జాలబావి వద్ద మగ్గం నేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

10 రోజుల క్రితం మృతుడు ఆర్జాలబావి గ్రామంలో తన కుమారులకు పింఛన్ డబ్బులు తీసుకొని వస్తానని చెప్పి అయిటిపాముల గ్రామానికి వెళ్లాడు. తిరిగి ఆర్జాలబావి వద్దకు రాకపోవటంతో మృతుడు కుటుంబ సభ్యులు విచారించారు. దీంతో గ్రామ శివారులోని స్మశాన వాటికలో ఉన్న గదిలో లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి బంధువులు సమాచారం ఇవ్వటంతో అక్కడి వెళ్లి చూసేసరికి అప్పటికి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు మృతుడి కుమారుడు సంగిశెట్టి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మునుగోటి రవిందర్ తెలిపారు.

# పాఠాలు బోధించిన చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి

*చౌటుప్పల్ అక్టోబర్ 28 ప్రభాతవా*

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశానుసారం హాస్టల్ నిద్రలో భాగంగా నేలపట్ల ఎస్సి హాస్టల్ నందు చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి మంగళవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతను, చేతి గోర్లు తీసుకోవాలని, హ్యాండ్ వాష్ చేసుకోవాలని తదితర అంశాలను వివరించారు. అదేవిధంగా హాస్టల్లో వారికిచ్చే ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించడం జరిగింది.స్టడీ అవర్ లో పిల్లలకు పాఠాలు చెప్పారు. వారి యొక్క చదువు తెలివితేటలను పరీక్షి ంచడం జరిగింది.



## డైట్ మెనూ పకడ్బందీగా అమలు చేయాలి జడ్పీ సీఈవో శోభారాణి

*చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*

మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో మంగళవారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో శోభారాణి ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం



మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ ను, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. హాస్టల్లో రికార్డులు, వంట గదులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్లతో కోఆర్డినేట్ చేసుకుని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో సందీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఏర్పుల విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# 70 శాతం హాజరు ఉంటేనే పరీక్షలకు అనుమతి



**నడిగూడెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త** :ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని 70 శాతం హాజరు ఉన్న విద్యార్థులనే పరీక్ష రుసుము చెల్లించుటకు అనుమతించడం జరుగుతుందని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి భాను నాయక్ విద్యార్థులకు తెలిపారు. మంగళవారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదైన ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరుకావాలని నవంబర్ 1 నుంచి నిర్వహించే 90 రోజుల వార్షిక ప్రణాళికలో విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొని పరీక్షలకు సంసిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలకు అనుమతించడం జరగదు అన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో డిఐఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరయ్యేలా అధ్యాపకులు చొరవ తీసుకోవాలని , కళాశాలకు రానీ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి కళాశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి కళాశాలకు ఇంటర్ బోర్డు డిజిటల్ బోర్డులను మంజూరు చేస్తున్నందున వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాలలో విద్యార్థుల నమోదు కోసం కళాశాల పరిధిలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లి కళాశాలలో ఉన్న సౌకర్యాలు వసతులు గ్రూపులు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించి వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్లో చేరేలా ప్రోత్సహించాలన్నారు . ప్రతి అధ్యాపకుడు ఒక పాఠశాలను దత్తత తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కరాటే లో ప్రతిభ చూపిన కిట్స్ విద్యార్థినులు



**కోదాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ విద్యార్థినులు కరాటేలో ప్రతిభను చూపి బంగారు పతకాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గాంధీ మంగళవారం తెలిపారు. గుంటూరు జిల్లా మంగళ గిరి లో జరిగిన 16 వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషన్ ఛాంపియన్షిప్ నందు తమ ప్రతిభ చూపి వివిధ కేటగిరీలల్లో బంగారు పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న హర్షిత, మొదటి సంవత్సరం చదువుతున్న అంజలి లు బంగారు పతకాలు, బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుర్నవళి, విజయ, శిరీష వెండి పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, హ్యుమానిటీస్ విభాగాదిపతి రమేష్, కరాటే కోచ్ మాదవి లత, అధ్యాపకులు అభినందించారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**కోదాడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గత వారం రోజులుగా భారీ ఈదురుగాలులు, అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రాన్ని ఇచ్చి మాట్లాడారు. వరి పంట కోతకు రాకముందే సుమారు 5 వేల ఎకరాల్లో నేలకు ఒరిగిందని, దీనితో ధాన్యం తా లుగా మారి ఎకరాకు పది బస్తాలు దిగుబడి రావడం కూడా కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతులను సర్వే చేయించి ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ధర్నాలు, ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రైతాంగాన్ని ఆదుకోవాలి

**నడిగూడెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త** :మొంథా తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకొనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. తుఫాను ప్రభావంతో వీస్తున్న గాలుల వల్ల వరి పంట నేలకు వాలిపోయి, గింజలు రాలిపోయి రైతాంగానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు.

పంట సాగు మొదలు పెట్టిన తొలినాళ్ళలో యూరియా దొరకక, పంట చేతికొచ్చే సమయంలో తుఫాను తాకిడికి రైతులు లబదిబోమంటూ కన్నీరు మున్నీరు అవుతున్నారని తెలిపారు. వ్యవసాయశాఖ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి, పూర్తి స్థాయిలో రైతాంగానికి నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## హరి మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం



**కోదాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు మునగాల మండల కేంద్రానికి చెందిన కామ్రేడ్ చిల్లంచర్ల హరి కిషన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం, శివకోటి సుభద్ర దేవీల జ్ఞాపకార్థం హరి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, బ్యాటరీ చారి, శేషు, మిత్రమండలి సభ్యులు గుడుగుంట్ల శంకర్, నాగేశ్వరరావు, లక్షీ ్మనారాయణ, రంగారావు, పుల్లయ్య, శివకోటి వెంకటేశ్వరరావు, మల్లికార్జున రావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## హరికిషన్ సేవలు మరువలేనివి



**మునగాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** దివంగత హరికిషన్ సేవలు మరువలేనివి అని మిత్ర మండలి పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో హరి కిషన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కామ్రేడ్ హరికిషన్ ఎర్ర జెండా పక్షాన పోరాడి పేద ప్రజలకు సేవలు అందించారన్నారు. తండ్రి చిల్లంచర్ల రఘునాథం ఆశయ సాధనకు తనవంతుగా కృషి చేశారన్నారు. అనంతరం మండల పరిధిలోని ముకుందాపురం అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మిత్రులు లింగయ్య ,రామిరెడ్డి, శంకర్ ,రవి, ఆంజనేయులు , గడ్డం వెంకన్న, పార్టీ నాయకులు చిన్న రామయ్య, నాగరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## వాటర్ ట్యాంకుల బహుకరణ



**నడిగూడెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మండలంలోని సిరిపురం గ్రామంలో యువత మేలుకో యూత్ సభ్యులు గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. స్థానిక ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకుగాను 500 లీటర్ల కెపాసిటీ గల రెండు వాటర్ ట్యాంకులను యూత్ సభ్యులు బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులను అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాలు లక్ష్యంగా ముందుకు సాగుతామని యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కర్నాటి నాగరాజు, కొత్తపల్లి రమేష్, చిలుకల పృథ్వి, నరేష్, సురేష్, వేణు, ఉపేందర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో నేలకొరిగిన వరి పంట

**చిలుకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**



బంగాళాఖాతంలో ఏర్పడిన తూఫాన్ కారణంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎదురు గాలులకు చేతికొచ్చిన వరి పంట నేలకొరిగింది. చిలుకూరు మండలంలోని నారాయణపురం, బేతవోలు వివిధ గ్రామాలలో రైతులు ముందుగా వేసిన వరి పొలాలు కోయటానికి సిద్ధంగా ఉన్నాయి, గాలి వర్షం రావడంతో మండల వ్యాప్తంగా సుమారుగా 600ఎకరాలకు పైగా వరి పైరు నేలకు ఒరిగింది, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు, అధికారులు స్పందించి నేలకొరిగిన పొలాలను పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

## డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి

**నడిగూడెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే 2024 లో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు ఇప్పించాలని కోరుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంగళవారం తహసిల్దార్ రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. నెలలు గడుస్తున్నా డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వలేదన్నారు. విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి తోడేటి బాబు, సీనియర్ ఉపాధ్యా యులు విఎల్ఎన్ చారి, పర్వతాలు, వెంకటేశ్వర్లు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బందితో సహకరించాలి



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేందుకు కృషి చేస్తున్న విద్యుత్ సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించి విద్యుత్ అంత రాయాలు జరగకుండా చూసుకోవాలని విద్యుత్ డి ఈ వెంకట కృష్ణయ్య అన్నారు. మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 8,9 వార్డులలో ఏఈ రాంప్ర సాద్ తో కలిసి పర్యటించి వార్డులలో విద్యుత్ సరఫ రాకు అంతరాయం కలిగి స్తున్న చెట్ల కొమ్మలను సిబ్బంది సహాయం తో తొల గింపచేశారు. ఈ సందర్భం గా డి వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ వర్షాకాలం సమయంలో విద్యుత్ షాక్ కు గురై ప్రమాదం ఉన్నందు న నాకు జాగ్రత్తలు పాటిం చాలని, ముఖ్యంగా పురా తన గృహాలలో నివసించే వారు వర్షాలకు గోడలు తడిసి నప్పుడు విద్యుత్ పరికరాలు ఉపయోగించే టప్పుడు జాగ్రత్తపడాల న్నారు.

## కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలి

*గరిడేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

కామారెడ్డి బిసి డిక్లరేషన్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీసీ కులాల సమన్వయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు లక్ష్మీ నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రమే 42!! రిజర్వేషన్ పరిమితం చేయకుండా, విద్య, ఉపాధి రంగాల్లో కూడా కట్టపరంగా రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దీనికోసం రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలలో చేర్చి బాధ్యతను రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలను కేవలం రోడ్డు బ్యాంకు రాజకీయాలతో మోసగించడం సరైంది కాదని ఆయన విమర్శించారు. బీసీ సమాజం హక్కుల కోసం అన్ని స్థాయిల్లో పోరాటం సాగిస్తుందని, బీసీలకు న్యాయం చేయకుండా వెనకడుగు వేస్తే బీసీ వ్యతిరేక నాయకులకు తగిన విధంగా గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.

## కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

100 సంవత్సరాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ ని గడపగడపకు తీసుకెళ్లి పార్టీ బలోపేతం కోసం కృషి చేయా లని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ సమావేశం మడిపల్లి మనోజ్ అధ్యక్షతన సిపిఐ పార్టీ కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) దేశంలోనే స్వాతంత్రాని కి పూర్వమే ప్రారంభించిన పార్టీ అని అ న్నారు.

కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం ఫ్యూడల్ సామా జిక వ్యవస్థను రూపుమాపి, దాని స్థానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, నూతన ఆదర్శ సోషలిస్టు సమాజం నెలకొల్పటం లక్ష్యం అన్నారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు చట్టసోవల లోపల బయట ప్రజా ఉద్యమా లు చేస్తూ ప్రజల వైపు నిలబడిం దన్నారు. సిపిఐ పార్టీ 100 వసం తాల ఉత్సవాల ముగింపు బహి రంగ సభ ఖమ్మంలో డిసెంబర్ 26న జరుగుతుందని కార్యకర్త లు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్య లు కొప్పోజు సూర్యనా రాయణ. ధూళిపాల ధనుంజయ నాయుడు లు మాట్లాడుతూ ప్రజల కార్మికుల కర్షకుల హక్కు ల కోసం నిలబడే ఎర్రజెండా పార్టీ సిపిఐ ఖమ్మం బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంక టేశ్వర్లు, సిపిఐ మండల కార్యద ర్శి కందుల వెంకటేశ్వర్లు, సహా య కార్యదర్శి ముడం ధనరాజు రెడ్డి, నాయకులు వాసుదేవరా వు, పున్నయ్య, పడిగపాటి సైదిరె డ్డి, చింతకాయల కనకయ్య, కా మల్ల ఆనంద్, రణపంగు శ్యా మ్సన్, తదితరులు పాల్గొన్నారు

## ఇష్టపడి చదివితే సులభంగా ఉత్తీర్ణత సాధించవచ్చు



*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 28:*

విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఇష్టపడి చదివితే సులభంగా ఉత్తీర్ణత సాధించ వచ్చని ఇంటర్మీడియట్ ప్రతేక అధికారి భీమ్ సింగ్ అన్నారు. మంగళవారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు పేస్ రికగ్నిషన్ సిస్టం లో ప్రతి విద్యార్థి తమ పేరును నమోదు చేసుకోవాలని, ప్రణాళిక బద్దంగా చదివితే తప్పక పాస్ అవుతారన్నారు. అనంతరం అధ్యాపకుల సమావేశంలో మాట్లాడుతూ వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హాజరు శాతం తక్కువగా వున్నా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి నుంచి తగిన కారణాలతో కూడిన ఉత్తరాలు తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. నవంబర్ నుండి ప్రతి కళాశాలకు డిజిటల్ బోర్డులు అందజేస్తామని, వాటి ద్వారా ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ నుండి ఆన్ లైన్ తరగతులు ప్రసారం అవుతాయాని తెలిపారు. వచ్చే సమత్సరం నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని, విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాఖీర్ హుస్సేన్, అధ్యాపకులు ఆది రెడ్డి, బాలరాజు వెంకట్ నాయక్, హరికృష్ణ, సంజీవరెడ్డి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నీట్" పరీక్షల్లో మెరిసిన గిరి పుత్రుడు.



*త్రిపురారం,అక్టోబర్ 28. ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా ఇటీవల ప్రకటించిన " నీట్ " పరీక్ష ఫలితాలలో మండలానికి చెందిన గిరి పుత్రుడు వాంకుడోత్ గణేష్ తమ సత్తా చాటారు. వివరాలిలా ఉన్నాయి మండలంలోని దుబ్బ తండ గ్రామానికి చెందిన వాంకులోతు గణేష్ బిచ్చాలి ల చిన్న కుమారుడైన గణేష్ పదవ తరగతి వరకు చెన్నై పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి మంచి ప్రతిభ కనబరిచి కరీంనగర్ జిల్లా సోషల్ వెల్ఫేర్ వసతి గృహంలో చదువుకొని పట్టుదలతో నీట్ పరీక్షలు రాసి 395 మార్కులతో219142 ఆల్ ఇండియా ర్యాంకుతో ఎస్టీ కేటగిరిలో ఎంబిబిఎస్ సీట్ సాధించారు. నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన గణేష్ క్రమశిక్షణ, కృషి, పట్టుదలగా చదివి గ్రామం నుండి మొదటిసారిగా ఎంబిబిఎస్ సీట్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఆయనను మంగళవారంబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దా నవత్ భాస్కర్ నాయక్, మాటూరు ప్రధానోపాధ్యాయులు వాసు, మాజీ ఎంపీటీసీ వాంకులోతు మంగతా నాయక్, వెంకట్రాం యక్, రాములు నాయక్ తదితరులున్నారు.

## పాఠశాలల ను సందర్శించిన తహసిల్దార్





*నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్ 28*

మండలంలోని తుమ్మడం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ లో జరుగుతున్న ఎస్ఏ వన్ (శీతి1) పరీక్ష కేంద్రాన్ని నిడమనూరు మండల తహసిల్దార్ జంగాల కృష్ణయ్య మంగళవారం సందర్శించి పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ ముకుందాపురం పాఠశాల తరగతి గదులను, పరీక్ష కేంద్రాలను మధ్యాహ్న భోజన పథకాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ గురించి చదువు సంస్కారం ల గురించి పెద్దలు మరియు తల్లిదండ్రులను గౌరవించే విధంగా ఉండాలని సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారు మెనూ ప్రకారం భోజనం అందించాలని, సుచి శుభ్రత తో భోజనం వడ్డించాలని, టైం ప్రకారం భోజనం అందిం చాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిలావూరి వెంకన్న నాయక్ ప్రధానోపాధ్యాయు రాలు కే నాగజ్యోతి, కార్యదర్శి వెంకట్రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## మట్టపల్లి కి చేరుకున్న 26వ సంకల్పిత పాదయాత్ర.



*మఠంపల్లి. అక్టోబర్ 28 ప్రభాతవార్త.*

శ్రీమాన్ ముక్కూరు లక్ష్మీ నరసింహ చారియర్ స్వామి వారలచే సంకల్పించబడిన పాదయాత్రలో భాగంగా మంగళవారం శ్రీ ముక్కూరు శ్రీనివాసన్ గారిచే కోదాడ పట్టణం నుండి ముక్కూరుపీఠంతో పాదయాత్రగా బయలుదేరి సాయంత్రానికి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి చేరుకుంది ముందుగా మద్రాసు భక్తులు మద్రాసు నుండి కోదాడ పట్టణానికి చేరుకొని అక్కడ నుండి మాలాధారణ స్వాములతో వేలాదిమంది భక్తులతో పీఠంతో హుజూర్నగర్ కు చేరుకొని అక్కడనుండి మఠంపల్లి కనకదుర్గ అమ్మవారి దేవాలయానికి చేరుకొని దాతల సహకారంతో ఏర్పాటుచేసిన భోజనాలను స్వీకరించి అక్కడ నుండి మాలాధారణ భక్తులు మద్రాసి భక్తులు వేలాదిగా పీఠంతో భజనలు నామ సంకీర్తనలతో మట్టపల్లి కి చేరుకున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్, ఈవో సిరికొండ నవీన్ అర్చకులు భక్తులు ఘన స్వాగతం పలికారు.

## సిపిఐ శత వార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయండి



*మఠంపల్లి. అక్టోబర్ 28 ప్రభాతవార్త.*

డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ శత వార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధనుంజయ నాయుడు కోరారు మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ భారత పార్లమెంట్ చరిత్రలో 100 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం చేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు భారతదేశంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న పార్టీ అని తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసిన మహోన్నత చరిత్ర సిపిఐ పార్టీ ది అన్నారు. డిసెంబర్ 26న జరిగే సభకు గ్రామ గ్రామాన కరపత్రాలు ద్వారా కళారూపాల ద్వారా ప్రచారం చేసి ఐదు లక్షల మంది తో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని కమ్యూనిస్టు పార్టీ అభిమానులు వామపక్ష అభిమానులు అభ్యుదయవాదులు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండలం సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలక ఆంజనేయ స్వామికి ఆకు పూజ

*యాదగిరిగుట్ట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ఆకు పూజను నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# తక్షమే సిసిఐ కేంద్రాలలో పత్తిని కొనుగోలు చేయాలి

**చండూరు,28అక్టోబర్,ప్రభాతవార్త:** రైతాంగం పండించిన పత్తిపంటను తక్షణమే సిసిఐ కేంద్రాలలో కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు వెంకటేశ్వర్లు,బండమీది వెంకన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్తానికంగా వారు మాట్లాడుతూ రైతులు ఇప్పటికే పత్తిపంటను ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి నష్టపోతున్నారని,పత్తి సీజన్ ప్రారంభమై రెండు నెలలు అవుతున్నా ఇప్పటివరకు సిసిఐ



కేంద్రాలను ప్రారంభించకపోవడంవల్ల రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని,దీనివల్ల రైతులు గిట్టుబాటు ధరలేక నష్టపోతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు.అకాల వర్షాలవల్ల పత్తి ఏరడంలో ఇబ్బందులుపడతూ కూలీలు లేక ఆంధోళన చెందుతున్నారని, తేమశాతంతో సంబంధంలేకుండా పత్తి రైతుల పంటను తక్షణమే సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిఎడల తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు

**మర్రిగూడ,28అక్టోబర్,ప్రభాతవార్త:** స్నేహితుని మరణంతో చలించిపోయిన మిత్రులు కుటుంబానికి అండగానిలిచి ఆర్థిక సహాయం అందించారు.మర్రిగూడ మండలకేంద్రానికి చెందిన ఈద అంజయ్య గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఆయన అనారోగ్య సమస్యలతో ఉన్న డబ్బునంతా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చు అయినప్పటికీ ఆరోగ్యం బాగుపడక



మరణించడంతో కుటుంబం నిస్సహాయ స్థితిలో, కుటుంబ పెద్దను కోల్పోయి శోఖసముద్రంలో మునిగిపోయింది.అంజయ్యకు భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.కాగా స్నేహితుని మరణవార్త తెలుసుకున్న 1998-99 పదవతరగతి పూర్వ విద్యార్థులు అతని కుటుంబానికి చేయూతగా నిలిచి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గునుగంటి యాదయ్యగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి,ఈద కృష్ణ,కొడిచెర్ల రవి,పిట్టల ప్రభాకర్, సాయికుమార్, ఇష్యునాయక్,నీల మహేష్,వెంకటయ్య, జగన్,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రంగతండ్ల రోడ్ల దయనీయ పరిస్థితి

## తండావాసుల ఆవేధన

**గట్టుప్పల్,28అక్టోబర్,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలం,అంతంపేట గ్రామపంచాయతీ పరిధిలోని రంగంతండాలో రోడ్ల సమస్య తీవ్రంగా ఉంది.తండాలో నాలుగు బజార్లు కలుపుకుని ఇటీవల వేసిన సిసి రోడ్డు వర్షాకాలంలో పెద్ద సమస్యగా మారింది. వర్షపునీరు రోడ్డుపై నిలిచి,కుంటలామారి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతోంది.ఈ రహదారిలో వాహనదారులు జారిపడటం, గాయలు కావడంతోపాటు,తండాలోనివారు మురుగునీరునీటిలో నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు.నిలిచిన మురుగు నీటిదుర్వాసనతో



పాటు దోమలు,ఈగలు వృద్ధి చెందడంతో రోగాలబారిన పడతామని ప్రజలు ఆంధోళన చెందుతున్నారు.తండావాసులు పలుమార్లు అధికారులను ఈ సమస్య పరిష్కరించాలని కోరినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాకుండా తండానుండి అంతంపేటవరకు సుమారు 2కి.మీ.రోడ్డును రెండు సంవత్సరాల క్రితం కంకర పరిచి,ఇప్పటివరకు రోడ్డు వేయలేదు.ఫలితంగా రోడ్డు ధారుణస్థితిలో ఉండి వాహనదారులు కిందపడి కాళ్ల చేతులు విరగడం,గాయాలపాలు కావడం జరుగుతోంది.అధికారులు,నాయకుల నిర్లక్ష్యంపై తండావాసులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.ఎస్సీ లపట్ల కనికరం చూపాలని,ఈ రోడ్లను పూర్తిచేయాలని,నిలువ నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని తండావాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

మునుగోడు వార్త

# అర్వపల్లి, రామన్నగూడెం గ్రామంలో దొంగల హల్చల్ బంగారం చోరీ

**జాజిరెడ్డిగూడెం అక్టోబర్27(ప్రభాత వార్త )** జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం, అర్వపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి నిద్రిస్తున్న ఇంటిలో దొంగలు 1గంట సమయంలో మేకల రాంబాబు ఇంటి ముందు గడియ తీసి బీరువాలో వున్న మూడు తులాల నెక్లేస్ తీసుకొని వేరే బీరువా తలుపులు పగులకొట్టడానికి ప్రయత్నించే క్రమంలో వారి భార్య కుమార్తె లేచి అరుస్తూ పట్టుకొనే క్రమంలో తప్పించికొని పారిపోయారు. ఒక వ్యక్తి ఇంటి లోపలి రాగ ఇంకొక వ్యక్తి ఇంటి బయట బైక్ తో ఉన్నట్లుఎదురుగా వున్న సీసీ కెమెరాలో రికార్డు అయింది. కానీ వాళ్ళు సీసీ కెమెరాలో పడకుండా చాలా జాగ్రత్త పడ్డారు. అదే రాత్రి రామన్నగూడెం గ్రామానికి చెందిన సక్కుబాయి ఇంటిలో రెండు తులాల బంగారం చోరీ జరిగింది. ఈ రెండు ఒకే బృందం చేసినట్లు అనుమానిస్తున్నారు. రాంబాబు అతని కుమార్తె వివాహం కొరకు లోన్ పెట్టుకొని బంగారు చేయించి ఇంటిలో పెట్టుకొంటే దొంగతనం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనలో వున్నారు. ఏ విధంగానైనా దొంగలను పట్టుకొని బంగారం రికవరీ చేయాలని పోలీస్ వారిని కోరారు

## వార్డు ప్రజల నీటి ఇక్కట్లు తొలగించిన కిరణ్ కుమార్



**చండూరు,28అక్టోబర్,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో గల 10వ వార్డులో ప్రజలు తమ అవసరాలకోసం,త్రాగునీటికి ఇబ్బందులు పడతుండటంతో విషయం తెలుసుకున్న కెఆర్‌జిఆర్ ఆర్మీ నాయకుడు,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అభిమాని లింగోజు కిరణ్‌కుమార్ వాటర్‌ప్లాంట్ నిర్వహణ కోసం బోర్ వేయించి,ప్రజల నీటి ఇబ్బందులను తొలగించారు.ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ దంపతులను వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు.

# ఆన్ లైన్ వైద్యం..ప్రాణానికి ప్రమాదం..!

**ఆరోగ్య సమస్యలపై ఇంటర్ నెట్ లో బాధితుల పరిశోధన.**

**వైద్యులు వద్దకు వెళ్లక ముందే రోగులపై సొంతంగా నిర్ధారణ.**

**ఫలితంగా కొత్త సమస్యలు తెచ్చుకుంటున్న రోగులు.**

**ఏన్కూరు,అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తుందంటే చాలు ఆలస్యం లేకుండా దానిని గూగుల్లో శోధిస్తున్న విద్యావంతులు ఎక్కువయ్యారు.వైద్యుడి వద్దకు వెళ్లకముందే గూగుల్లో పరిశీలించి తమకు పలానా వ్యాధి సోకిందని సొంతంగా నిర్ధారణకు వస్తున్నారు.డా క్టర్ వద్దకు వెళ్లక తమకు ఏ వ్యాధి వచ్చిందో..చెప్పే వారి సంఖ్య ఇటీవల కాలంలో పె రిగారని వైద్యులు పేర్కొంటున్నారు.అంతే కాదు డాక్టర్ మందులు రాసిన తర్వాత ఆ మందులు గురించి గూగుల్ లో చూసి ఏమైనా దుష్ఫలితాలు వస్తాయని తెలిస్తే చాలు వాటిని పక్కన పడేస్తున్నారు. ఫలితంగా వారికి వచ్చిన జబ్బు ముదిరి పోతు న్దని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇడియట్ (ఇంటర్నెట్ డేరీవ్ డి ఇన్ఫ ర్మేషన్‌అబ్ స్ట్రక్షన్ (ట్రీట్మెంట్) సింద్రోమ్తో బాధపడుతున్న వారు రోజు రోజుకు పెరుగు తున్నారని.. కోవిడ్ సమయములో గూగుల్ లో పరిశోధన ఎక్కువగా జరిగిందని వై ద్యులు పేర్కొంటున్నారు.కొని తెచ్చుకుంటున్న సమస్యలు..ప్రతి విషయాన్ని గూగుల్ లో సెర్చ్ చేయడం ద్వారా కొత్త సమస్యలు కొని తెచ్చుకుం టున్నారని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. మందులు జబ్బు విషయంలో ఏమై నా సందేహం ఉంటే వైద్యుని అడిగి నివృత్తి చేసుకోవాలే కానీ..గూగుల్ ను ఆశ్రయిం చడం సరికాదని సూచిస్తున్నారు.

ఒక మందు వాడినా..లక్ష మందిలో ఒకరు దుష్ఫలి తాలు వచ్చిన..గూగుల్లో పెడుతుంటారని..దానిని చూసి మందు వాడుకుంటే జబ్బు ముదిరి ప్రాణాల మీదకు వస్తుందని హెచ్చరిస్తున్నారు. కామన్ మందు క్రోసిన్ కు దు ష్ఫలితాలు ఉన్నట్లు గూగుల్ లో ఉంటుందని పేర్కొంటున్నారు.అది మంచి పద్ధతి కాదని మానసిక వైద్యులు సూచిస్తున్నారు.డాక్టర్ గా మారిన గూగుల్..కొంత మంది చదువుకున్న వారు ఏదైనా జబ్బున బారిన పడితే వెంటనే గూగుల్ లో సెర్చ్ చేసి మందులు వాడేస్తున్నారు. ఆ మందులను కూడా ఆన్ లైన్లోనే తీసుకుం టున్నారు.ఇది సరైన విధానం కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఆ జబ్బుకు చికి త్స సరిగా జరగకపోతే ప్రాణాల మీదకు వస్తుందంటున్నారు.గూగుల్ డాక్టర్ గా మా రిన వారు ఇడియట్ అనే సింద్రోమ్తో బాధపడుతున్నట్లు గుర్తించాల్సి ఉందన్నారు. జబ్బు చేసిన వ్యక్తి వ్యవహార శైలి.. మానసిక పరిస్థితిని కుటుంబ సభ్యులు అంచ నా వేయాల్సి ఉందని సూచిస్తున్నారు.కొన్ని రకాల మానసిక జబ్బులు..సెక్స్ సామ ర్థం పెరిగేందుకు వాడే వయాగ్రా వంటి వాటి గురించి కూడా ఎక్కువగా గూగుల్ లో సెర్చ్ చేస్తున్నట్లు వైద్యులు వివరిస్తున్నారు. అవసరం మేరకే టెక్నాలజీని వాడాలి..గూగుల్ వంటి ఇంటర్ నెట్ టెక్నాలజీని అవసరం మేరకు మాత్రమే వాడాలి.జబ్బు చేసినప్పుడు వైద్యుడిని సంప్రదించకుండా గూగుల్ లో చూసి జబ్బును నిర్ధారించ డం..మందులు వాడటం సరైన పద్ధతి కాదు.కొంతమంది వైద్యుడు రాసిన మందుల ను సైతం గూగుల్ సెర్చ్ చేసి..అక్కడ ఉన్న దుష్ఫలితాలను చూసి వాడటం మానే స్తున్నారు.దీంతో జబ్బు ముదిరి ప్రాణాలు మీద తెచ్చుకుంటున్నారు.కోవిడ్ సమయ ములో ఇలాంటి సంఘటనలు ఎక్కువగా చూశాము.ఏదైనా సమస్య ఉంటే వైద్యుడి ని సంప్రదించి పరిష్కరించుకోవాలి.రోగులే వైద్యులకు చెబుతున్న వైనం..ఏదైనా జబ్బు చేసి వైద్యుని వద్దకు వచ్చి కొంతమంది రోగులు తమకు వచ్చిన వ్యా ధి ఏమిటో చెప్పేస్తున్నారు.గూగుల్ లో చూశా మండి..దానికి చికిత్స ఇవ్వండి..అని అడుగుతున్నారు.అసలు లక్షణాలు చెప్పమాటే ఏదేదో చెబుతున్నారు.గూగుల్ లో అంత ఖచ్చితమైన సమాచారం ఉంటుందని చెప్పలేము.ఎవరి అనుభవాలనైన దా నిలో షేర్ చేసుకోవచ్చు.పారాసెట్మల్ మందుకు కూడా గూగుల్లో సైడ్ ఎఫెక్ట్స్ ఉన్న ట్లు చూపుతుంది.వైద్యులు పారాసెట్మల్స్ కామన్ మందుగా సిఫార్సు చేస్తారు.చాలా మంది గూగుల్ లో కొత్త సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు.

## చెరువుల కింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



*చౌటుప్పల్ అక్టోబర్ 28, ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం, ఖైతాపురం, లక్కారం పెద్ద చెరువు, చౌటుప్పల్ ఊర చెరువులను మంగళవారం చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి వెలమ శేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, మండల తహసీల్దార్ వీరాబాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ లక్కారం చెరువు అలుగు పోయటం మండల ప్రజలకు, రైతులకు సంతోషకరమని అన్నారు, ఇంకా రెండు రోజులు తుపాను ప్రభావం ఉందని, వర్షాలు పడే అవకాశం ఉందని చౌటుప్పల్ ఊర చెరువు క్రింద ఉన్న నివాస గృహాల ప్రజలు వ్యాపారస్తులు ముందస్తుగా అపమత్రంగా ఉండాలని సూచించారు, అధికారులు కూడా చెరువులను పర్యవేక్షి స్తూ అందుబాటులో ఉండాలన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆర్డిఓ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంట ఆర్ ఐ సుధాకర్ రావు, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, బత్తుల విప్లవ్, సందగళ్ళ సతీష్, బొడిగే బాలకృష్ణ, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, చింతల సాయిలు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా కారేపల్లి మండల వాసులు



*కారేపల్లి: అక్టోబర్ 28 ప్రభాతవార్త*

వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా కారేపల్లి మండలానికి చెందిన ఐదుగురు నియమితులయ్యారు.దీనిలో భాగంగా వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సమక్షంలో వారు ప్రమాణ స్వీకారంచేశారు.గుండ్లజగన్నాథం( సీతారాంపురం), లావుడియ రాజ్ కుమార్( భాగ్యనగర్ తండా ) ,ధనసరి సుమలత( పేరుపల్లి ),భూక్యా పద్మ (గిద్దేవారిగూడెం),పోతుల నరసింహారావు( రేలకాయలపల్లి)లు ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల , మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, మండల కాంగ్రెస్ నాయకులు గుగులోత్ భీముడు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్ష నాయక్, అజ్మీర వీరు ,సీతారాంపురం కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

*కారేపల్లి: అక్టోబర్ 28 ప్రభాతవార్త*

మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకే ప్రాధాన్యత ఇస్తానని ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కారేపల్లి రూరల్ సీఐ నూనావత్ సాగర్ అన్నారు. కారేపల్లి సర్కిల్ కార్యాలయంలో మంగళవారం సీఐ మాట్లాడుతూ మండలంలోని ప్రధాన రెవిన్యూ గ్రామాలను త్వరలోనే సందర్శిస్తానని అన్నారు.ఎవరూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ వద్దని నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి వాటిని అమ్మడం, త్రాగడం, నేరమని, గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ కు పాల్పడవద్దని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎంతటి వారినైనా ఉపేక్షి ంచబోమని హెచ్చరించారు.

## వెలిమినేడు రజక సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం



*చిట్యాల రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నూతనంగా ఎన్నికైన రజక సంఘం కార్యవర్గాన్ని సీపీఎం సీనియర్ నాయకుడు దేశబోయిన నరసింహ గురువారం ఆసంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు గోలి కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి గుండెపురం చంద్రయ్య, ఉపాధ్యక్షులు గోలి నరసింహ, సహాయ కార్యదర్శి వడ్డేపల్లి గంగయ్య, కార్యవర్గ సభ్యులు గోలి నరసింహ, గోలి ఆంజనేయులు, జంజీరా లక్ష్మయ్యలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గోలి అంజయ్య, గోలి సాయికిరణ్, గోలి యాదయ్య, గోలి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక



*చిట్యాల రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర డైయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన సాగర్ల భిక్షంతో పాటు జాల గోపాల్, జాల మల్లేష్, మాదగోని నాగయ్య, మాదగోని లింగస్వామిలకు అమిత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా అమిత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు. కార్యకర్తలకు తాను అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుత్తా దేవేందర్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, పందుల గోపాల్, రూపని భిక్షం, రూపని యాదయ్య, కంచర్ల జెన్నారెడ్డి, సుంకరి వెంకన్న, కంబాలపల్లి లింగయ్య, సుంకరి కిరణ్, పెద్దగోని నాగేష్, అంతటి నాగరాజు, సాగర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి ఉన్నత చదువుకు ఆర్థిక సాయం!!

*చిట్యాల రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



: పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థికంగా అండగా ఉంటానని తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం లోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల లింగయ్య కుమారుడు పాకాల యశ్వంత్ గుజరాత్‌లోని గణపతి యూనివర్సిటీలో బీటెక్ కు ఎంపికయ్యాడు. కాగా ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో విద్యార్థి యశ్వంత్‌కు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆయన రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువుల కోసం ఆర్థికంగా తాము లేమని బాధపడోద్దని తన దృష్టికి తెస్తే వారికి ఆర్థికంగా అండగా ఉంటానని చెప్పారు. విద్యార్థి యశ్వంత్ మాట్లాడుతూ నా విద్యాభ్యాసం కొనసాగించేందుకు సహాయం చేసిన అమిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల దినేష్, ఉయ్యాల నరేష్, పాకాల శివ, ఉపేందర్, పాకాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు..



*.కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త,*

హైదరాబాద్ మహానగరంలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు కట్టంగూరు మండలంలోని ముఖ్య కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ ల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రెహమత్ నగర్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను గురించి వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, రెఫరెండం మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, సుంకరబోయిన వెంకన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు దార బిక్షం, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శిశు విక్రయాలు నేరం



*కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త,*

శిశు విక్రయాలు ఒక తీవ్రమైన నేరమని.. ఇది శిశువుల హక్కు లను ఉల్లంఘిస్తుందని ఐసీడీఎస్ సీడీపీఓ ఆగా ఆస్రా అన్నారు. కట్టంగూరు మండల కేంద్రంలో అంగన్ వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయతించినా విక్రయించినట్లు తెలిసినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం శిశు విక్రయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శారదరాణి, అంగన్ వాడీ టీచర్ మంగమ్మ పాల్గొన్నారు.

## తాళ్లగూడెం పంచాయితీకి ఫ్రిజర్ బాక్స్ వితరణ

*కామేపల్లి,అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

తాళ్లగూడెం గ్రామ పంచాయతీకి, తాళ్ల గూడెం గ్రామ ఆడ బిడ్డ మలీదు పద్మవీరభద్రం వారి కుమా రుడు డాక్టర్ ఉదయ్ కిరణ్ ఆర్థిక సహకా రంతో రూ.లక్ష విలువ కల్గిన ఫ్రిజర్ బాక్స్ ను పుచ్చకాయల వెంకటరామయ్య (పెద్దగొల్ల)నారమ్మ ల జ్ఞాపకార్థం మంగ ళవారం గ్రామ పంచాయతీకి వితరణగా అందజేశారు.వితరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొని స్థానిక పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ కు ఫ్రీజర్ బాక్స్ ను అందజేశా గోపాల్ రెడ్డి మాట్లాడు తూ గ్రామంలో సమస్యను గుర్తించి దాత లు ముందుకు వచ్చి ఫ్రీజర్ ను వితరణగా అందించడం అభినందనీయమన్నారు.

## దళారుల దోపిడికి చెక్ పెట్టే. కపాస్. కిసాన్

అక్టోబర్ 28 ప్రభాతవార్త తిప్పర్తి



పత్తి కొనుగోలులలో అక్రమాలకు తావు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని తీసుకొచ్చింది. కొత్త విధానంతో దళారులకు దోపిడీకి కళ్లెం పడునుందని మార్కెటింగ్ ఏ డి ఏ ఛాయాదేవి అన్నారు తిప్పర్తి మండలం లో మంగళవారం రైతులకు కప్పాస్ కిసాన్ గురించి తిప్పర్తి వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో మండల వ్యవసాయ అధికారి బి సన్నిరాజ్ కలిసి రైతులకు అవగాహన కల్పించారు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సిసిఐ కొనుగోలు కేంద్రాలలో రైతులు కిసాన్ కపాస్ యాప్ రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఈ సాంకేతిక సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు సులభంగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ముకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు రైతులకు స్లాట్ బుకింగ్ ,పేమెంట్ ట్రాకింగ్ ఆధార్, భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయాలు ఉన్నాయన్నారు ఆధార్ నెంబర్తో స్వీయ నమోదు తో పాటు మార్కెట్లో రద్దీని తగ్గించడానికి స్లాట్ బుక్ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతోపాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు ప్లే స్టోర్ నుంచి నేరుగా కిసాన్ కపాస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని యాప్ లో ఆధార్ మరియు భూమి రికార్డులు పంట రకం విస్తీర్ణం ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్ ను ఎంచుకొని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలను పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంతోషి మరియు రైతులు దామోదర్ రెడ్డి తదితరు రైతులు పాల్గొన్నారు

# కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలి

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త అక్టోబర్ 28

మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఆకాల వర్షాలు సవాల్ గా మారాయని , ఒకేసారి రైతులు కొనుగోలు కేంద్రాలకు మిల్లులకు ధాన్యం తీసుకురావడం వల్ల ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని, అలా కాకుండా విడతల వారీగా ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలతో పాటు, మిల్లులలో ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చని చెప్పారు. ఇందుకుగాను వ్యవసాయ శాఖ వరి పంట కోతల ఆధారంగా ఒక షెడ్యూల్ ను రూపొందించాలని ఆదేశించారు. ఒకేసారి వరి కోతలు జరగకుండా ఇదివరకే డివిజన్ల వారిగా హార్వెస్టర్లతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని, మిర్యాలగూడ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఒక్కోసారి మిల్లుల వద్ద ట్రాక్టర్లు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉందని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు ఎలాంటి సమస్యలు సృష్టించవద్దని కోరారు. ప్రత్యేకించి సన్నధాన్యం కొనుగోలు విషయంలో తేమ, ఇతర అంశాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతి మిల్లులో ధాన్యం వాహనాలు వచ్చేందుకు, వెళ్లేందుకు ప్రత్యేకదారులు ఏర్పాటు చేయాలని కోరారు . ధైనా కారణం చేత పత్తిని అమ్మన్నట్లయితే స్లాట్ ను రద్దు చేసుకోవచ్చని, రైతుకుండే మూడు స్లాట్లు అలాగే ఉంటాయని, ఈ విషయంపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు .8 నుండి 12!! తేమ ఉంటే వెంటనే పత్తి కొనుగోలు కేంద్రానికి వెళ్లే విధంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని ,తేమను పరిశీలించుకునేందుకు ప్రతి క్లస్టర్ కు ఒక మిషన్ ఇవ్వడం జరిగిందని, రైతులు వారికి సంబంధించిన క్లస్టర్ లో పత్తి తేమ శాతాన్ని పరిశీలించిన తర్వాత ఎంత తేమ ఉందో తెలుసుకొని కొనుగోలు కేంద్రాలకి వెళ్లాలని ఆమె సూచించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు, జిల్లా యంత్రాంగానికి, మిల్లర్లకు ఇబ్బందులు కలగకుండా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం పోలీస్ శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని, అయితే ఒకేసారి ధాన్యం రాకుండా విడతలవారీగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరం



అయితే టోకెన్లు జారీ చేయడం లేదా ముందే ధాన్యం వచ్చే వివరాలను షెడ్యూల్ రూపొందించి తమకు ఇవ్వాలని, దాని ప్రకారం తాము సహకారం అందిస్తామని తెలిపారు.ధాన్యం సేకరణ ముగిసే వరకు దాన్యం సేకరణలో భాగస్వామ్యం ఉన్న అన్ని శాఖల అధికారులు వారి వారి కార్య స్థానాలలో అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. అలాగే అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ లలో విధులకు ఆదేశించిన సిబ్బంది అందరూ ఉండాలని కోరారు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఆరు లక్షల 13 వేల మెట్రిక్ టన్నుల దాన్యం ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, ఇప్పటివరకు లక్ష అరవై వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, మిర్యాలగూడ ప్రాంతంలో మిల్లులకు సన్నధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.తేమ శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో మిల్లర్లు రైతులకు నష్టం కలగకుండా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు సృష్టించవద్దని కోరారు. రైస్ మిల్లర్ల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, భద్రాద్రి మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో ప్రతిరోజు 4000 నుండి 5000 మెట్రిక్ టన్నుల సామర్థం ఉన్న ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు అవకాశం ఉందని, నవంబర్ 10నుండి 15 మధ్య ఎక్కువగా ధాన్యం వచ్చే అవకాశం ఉందని ,రైతులు నాణ్యత ప్రమాణాలతోనే ధాన్యాన్ని తేస్తే బాగుంటుందని సూచించారు. దేవరకొండ ఏసిపి మోనిక, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,ఆర్డీవోలు రమణారెడ్డి ,శ్రీదేవి, డిఎస్పి శివరాం రెడ్డి ,రాజశేఖర్ శర్మ, డి సి ఓ పత్యా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఘనంగా పెద్దిరెడ్డి గణేష్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

నా ఊరు నా మట్టి తనను కవిగా తయారుచేసిందనిశ్వాస నా మట్టి వాసన అని కవిత్వానికి నిలువెత్తు రూపం పెద్దిరెడ్డి గణేష్ అని తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత బైరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ సెమినార్ హాల్లో సభాధ్యక్షులు మీలా మహదేవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మన వికాస వేదిక అధ్యక్షుడు పెద్ది రెడ్డి గణేష్ పుట్టినరోజు సందర్భంగా సకల బంధాల జీవనమాధుర్యం గానగాత్రం కవిత్వం ద్వితీయ ముద్రణ పునః ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పెద్దిరెడ్డి గణేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. కవిత్వాన్ని ఇచ్చింది ఊరని, నా ఊర్కు నా మట్టికి పురస్కారాన్ని అంకితం చేస్తున్నానని తెలిపారు. 12 సంవత్సరాల తర్వాత గాన గాత్రం పునః ఆవిష్కరణ అవసరం అనిపించిందని దీనిలో తాజాగా ఉండే కవితలు నేటి సమాజాన్ని మేల్కొల్పడానికి చైతన్య పరచడానికి, ఎంతో ఉపకరిస్తుందని పండితులకు కవిప్రియులకు చేరువయ్యేది గానగాత్రమనితెలిపారు. కవి హృదయాన్ని ఆవిష్కరించగల వ్యక్తి వివాదరహితుడు అందమైన కవిత్వం, కవిత్వానికి నిలువెత్తు రూపం, సామాన్యుడి పక్షం పెద్దిరెడ్డి గణేష్ కే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా మనవికాస వేదిక అధ్యక్షులు, పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ నాన్న ఎందుకో వెనకబడ్డాడు రచయిత ప్రకాష్ నాయుడు రచించిన కవిత ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ద్వారా ఆదరణ పొందటం గొప్ప శుభ పరిణామమని అన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కవులు, కళాభిమానులు, మేధావులు హాజరు కావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత ప్రకాష్ నాయుడు,పెరుమాళ్ల ఆనంద్, వేముల వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి రాజా, గండూరి శంకర్, తోట శ్యామ్, కక్కిరేణి చంద్రశేఖర్, అప్పం శ్రీనివాసరావు,బోనగిరి భాస్కర్, ఏపూరి శ్రవణ్ కుమార్,బొలిశెట్టి మధు, జీవి, చిట్టిపాక వీరయ్య, గెల్లి అంజలి ప్రసాద్, కవితా ప్రియులు, సుధా బ్యాంక్ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్యూన్యూస్ రిపోర్టర్ సతీష్ ని పరామర్శించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

పెద్ద అడిశర్లపల్లి 28 అక్టోబర్ ప్రభాతవార్త:

ఇటీవల శీ న్యూస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ రిపోర్టర్ ఆడెపు సతీష్ తండ్రి ఆడెపు వెంకటయ్య శనివారం రోజు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫోన్ ద్వారా ఆడేపు సతీష్ తో మాట్లాడుతూ, ప్రమాదం ఎలా జరిగిందని ప్రమాదం గల కారణం అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చాడు తానే స్వయంగా వచ్చి కలుస్తానని ఆయన అన్నారు. తిప్పర్తి కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు సెక్రటరీ భీమా సింగ్ కళాశాల అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒకరు పనిచేయాలని ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రటరీ భీమాసింగ్ అన్నారు తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలను మంగళవారం సందర్శించారుఈ సందర్భంగా అధ్యాపకులకు పలు సూచనలు ఇచ్చారు ఎఫ్ ఆర్ ఎస్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, రానున్న వార్షిక పరీక్షలకు విద్యార్థులను 90 రోజుల ప్రణాళిక తయారు చేసి ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులయ్యేలాగా శిక్షణ ఇవ్వాలని, అలాగే రానున్న విద్యా సంవత్సరానికి విద్యార్థుల యొక్క అడ్మిషన్స్ పెంచాలని, వార్షిక పరీక్షలు ప్రాక్టికల్స్ సీసీ కెమెరాల పరిరక్షణలో నిర్వహించబడునని తెలిపారు .విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహించి కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ గురించియు డైస్ గురించి హెచ్ ఆర్ ఎం ఎస్ గురించి ప్రశ్నించి వివరాలను తెలుసుకున్నారు.

## జూబ్లీహిల్స్ లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ విస్తృత ప్రచారం

మిర్యాలగూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసుఫ్ గూడ డివిజన్ ఇంచార్జ్ హోదాలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్), కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కదం తొక్కుతూ, డప్పు వాయిస్తూ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను



అందజేసి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్టంలో ప్రజా పాలన అందిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇడ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యత్తు, రైతు రుణ మాఫీ లాంటి సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనం అని అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజా ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాలని కోరారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తే కేసులు నమోదు

కొండమల్లేపల్లి,28అక్టోబర్,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో రోజురోజుకూ వడ్డీ వ్యాపారస్తులు అధిక వడ్డీలతో సామాన్య ప్రజానీకానికి, చిరు వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,అధిక వడ్డీలు వసూలు చేసేవారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ అజ్మీర రమేష్ హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పట్టణాలు,గ్రామాలనే తేడాలేకుండా వడ్డీ వ్యాపారులు,ఫైనాన్స్ వ్యాపారులు రూ.5నుంచి 10వరకు వడ్డీ వసూలు చేస్తూ ఉన్నారని, బాధితుల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీతో ప్రజలను మోసం చేస్తున్నారని అటువంటివారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రజలకు సూచించారు.గ్రామీణ ,పట్టణప్రాంతాల్లోని ప్రజలు అధిక వడ్డీతో అవసరానికి అప్పులు చేస్తూ,తీర్చే మార్గంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.రిజిస్టర్డ్ ఫైనాన్స్ వ్యాపారులకు ప్రజల ఆర్థిక అవసరాలు ఒక వరంగా మారాయని, రాజమండ్రి,కాకినాడ,నెల్లూరు,మాచర్ల ,గుంటూరు, పిడుగురాళ్లనుండివచ్చే వ్యక్తులదగ్గర రుణాలు తీసుకోవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ఇలా అధిక వడ్డీ ఆశ చూపేవారి వివరాలను,అట్టి వ్యాపారస్తులగురించిన సమాచారాన్ని పోలీసులకు తెలపాన్నారు.బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని ఎస్ఐ సూచించారు.

# తేమశాతం పరిశీలించిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

*వలిగొండ అక్టోబర్ 28 ప్రభాతవార్త.*

వర్షాల నేపద్యంలో మార్కెట్ కు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం చెక్ చేసిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. మంగళవారం మండలంలోని నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మార్కెట్ కు తీసుకొచ్చిన ధాన్యాని కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మోలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు ఎవరు కూడా అధైర్య  పడవద్దు అని, వాతావరణం అనుకూలించగానే ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. వర్షాలు పడుతున్నందున మిల్లర్లు



రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ అంజనిదేవి, ఏ ఈ ఓ శృతి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా రైతులు ఆందోళన చెందవద్దు

**:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తేమ శాతం మిషన్ సీజ్ చేసిన జిల్లా కలెక్టర్**

*రామన్నపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



మార్కెట్ యార్డుకు  రైతులు తెచ్చిన ధాన్యం వర్షానికి తడిసినా ఎలాంటి ఆందోళన చెందవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు భరోసా ఇచ్చారు.  మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి  ఇబ్బంది కలగకుండ మోళిక  వసతులు కల్పించాలని  సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు ఎవ్వరు కూడా అధైర్యం చెందవద్దని వాతావరణం అనుకూలించే వరకు ధాన్యం చుట్టూ టార్పాలిన్లు, మడిగెలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.  షెడ్ల్ మీద నుండి వర్షం నీరు కారడం వలన ధాన్యం కొట్టుకుపోతోందని రైతులు కోరడంతో వెంటనే డోర్ లు నిర్మించాలని మార్కెట్ యార్డు అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డు మొత్తం తిరిగి పరిశీలించారు. ధాన్యం కుప్పలు ఆరబోయడానికి కాంక్రీట్ సరిగా వేయక గుంతలుగా ఉన్నందున కాంక్రీట్ మధ్యలో గుంతలు పడి ఖాళీగా ఉన్న ప్రదేశంలో  మొరం పోసి లెవల్ చేయాలని సూచించారు. మార్కెట్ యార్డులో కరెంటు లో లెవల్ లైన్ ప్రమాదకరంగా ఉందని, లారీలు వచ్చి పోయేందుకు ఇబ్బంది కలగకుండా వెంటనే లైన్ మార్చి పెద్దగా ఉన్న కొత్త పోల్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఎస్సీకి ఆదేశాలు జారీ చేశారు. తేమ శాతం చూసే పాత మాయిచ్చేర్ మిషన్ లో తేమ శాతం ఎక్కువగా చూపించడంతో దానిని సీజ్ చేసి ఇంకో మాయిచ్చేర్ మిషన్ తెప్పించి చెక్ చేసి తేమ శాతం చెక్ చేసి ఉపయోగించాలన్నారు. మార్కెట్ లో ఉన్న ధాన్యం వెంటనే తేమ శాతం చెక్ చేసి వెంటనే కొనుగోలు చేయాలని  అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు పడుతున్నందున మిల్లర్లు కూడా రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి 2 గంటల్లో రామన్నపేట మార్కెట్ యార్డుకి లారీ పంపించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట తాహసిల్దార్ లాల్ బహుదూర్, మార్కెట్ డైరెక్టర్ పెద్ద గోలి వెంకటేష్ రైతులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఘనంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు

**రక్తదానం, వ్యాసరచన పోటీలు, సైకిల్ ర్యాలీతో ప్రజల్లో చైతన్యం**

*గుండాల, అక్టోబర్ 28 ప్రభాతవాప్తోలీస్*

ఫ్లాగ్ డే సందర్భంగా గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలను గుండాల ఎస్ఐ ఎం. తేజం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం, వ్యాసరచన పోటీలు, సైకిల్ ర్యాలీ  ఫెల్ట్ నీడ్ సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ తేజం రెడ్డి మాట్లాడుతూ,పోలీస్ శాఖ ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని,రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు మానవతా విలువలను పెంపొందిస్తాయని అన్నారు.ఎ ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత చట్టపరమైన అవగాహన పెంపొందించడమే లక్ష          ్యమని తెలిపారు.తరువాత నిర్వహించిన సైకిల్ ర్యాలీలో విద్యార్థులు, పోలీసులు, స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ ద్వారా రహదారి భద్రత, మత్తు పదార్థాల నివారణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో



అవగాహన కల్పించారు.ఫెల్ట్ నీడ్ సమావేశంలో గ్రామ ప్రజల అవసరాలను తెలుసుకుని, పోలీస్ సేవలను మరింత ప్రజానుకూలంగా మార్చే దిశగా చర్చించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ప్రజలతో పోలీసుల అనుబంధం మరింత బలపడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఎస్ఐ తేజం రెడ్డి తెలిపారు.

## వసతి గృహం పిల్లలకు సంబంధిత అధికారి భరోసాగా ఉండాలి

**..అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు.**

**వలిగొండ అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

మోడల్ స్కూల్ వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు ఇన్చార్జిగా ఉన్న ఎస్ఓ వారికి భరోసాగా ఉండి వారి అవసరాలను తీర్చాలి కానీ నిరక్ష      ్యం చేయకూడదని అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు ఎస్ఓపై మండి పడ్డారు. మంగళవారం మండలంలోని లోతుకుంట గ్రామంలో గల మోడల్ స్కూల్ వసతి గృహం లోని సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహం లోని సమస్యలను తిరిగి గుర్తించి, విద్యార్థినిల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకుని ఎస్ ఓ  నిరదీశారు. మూడు రోజుల నుండి స్నాక్స్ పెట్టకుండా విద్యార్థులు ఎలా ఉంటారని, ఆకలితో అలమటిస్తుంటే చూస్తూ ఎలా ఉన్నారని, నిధులు లేకుంటే డిఈఓ కు సమాచారం అందించాలి కానీ విద్యార్థులను పస్తులు ఉంచకూడదని, స్నానాలు గదులకు డోర్లు లేకుండా విద్యార్థులు స్థానాలు ఎలా చేస్తారని, స్నానాలు చేయడానికి నీటి సరఫరా సరిగా లేకుండా ఎలా చేస్తారని, విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షి          ంచే ఏఎన్ఎం నీ ఆగ్రహానికి గురి అయ్యి రిజైన్ చేస్తానని ఫిర్యాదు చేయడంతో వారికి ఏఎన్ఎం లేకుండా కూడా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వలిగొండ మండలంలోని కాదు రాష్ట్రవ్యాప్తంగా కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాల ఎస్ఓ కు మోడల్ స్కూల్ ఆశ్రమ పాఠశాల ఇన్చార్జిగా ప్రభుత్వం బాధ్యతలు అప్పజెప్పిందని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఉద్యోగం చేయాలే తప్ప ఇష్టం వచ్చినట్లు నిరక్ష      ్యంగా బాధ్యతలు చేపట్టవద్దని హెచ్చరించారు. సమస్యలపై ప్రశ్నించిన ప్రతి వారితో రిజైన్ చేస్తానని చెప్పడం, నీవు రిజైన్ చేసినంత మాత్రాన విద్యార్థులకు నష్టం ఏమీ లేదని, కొత్తవారికి అవకాశం ఇచ్చి విద్యార్థులకు మెరుగైన సేవలందించే అవకాశాన్ని కల్పిస్తామని అన్నారు. ఉద్యోగం చేయడానికి ఇష్టం లేకుంటే రిజైన్ చేసి వెళ్లవచ్చునని ఇతబోధ చేశారు. నేను కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలకు పరిశీలన కోసం వస్తే మీరు రాకపోవడమేమిటిని ప్రశ్నించారు. ఆయన వెంట ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఉన్నారు.






## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ సుదీర్ కుమార్**

*బీబీనగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



:విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ లక్ష          ్యమని జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ఆర్. సుధీర్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ నియంత్రికల  వద్ద కంప ఉన్న చెట్లను తొలగించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నియంత్రికల వద్ద మరమ్మత్తులు చేశారు. విద్యుత్ వినియోగదారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఏర్పడినప్పుడు తమ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి. మచ్చేందర్, ఏఈ. మనోహర్ రెడ్డి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న కళలను ఆదరించాలి

**సామాజిక కార్యకర్త నోముల యాదగిరి**

*రామన్నపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



అంతరించిపోతున్న నాటి కళలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని సామాజిక కార్యకర్త నోముల యాదగిరి కోరారు. బుర్రకథ కళాకారులు కళ్లెం సాయిలు, పార్వతమ్మలను మంగళవారం ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ నేటి సమాజంలో నాటి కళలపై ఆధారపడుతూ గ్రామాలలో సార్థకాన్ల రూపంలో తంబుర, దిన్నిస, అంజలి లాంటి వాయిద్యాలతో గత 50 సంవత్సరాల నుండి అనేక రకాల కళలతో ప్రజలను ఆకట్టుకునే కథలతో పూట గడుపుకుంటున్న సంఘటనలు అనేకమని తెలిపారు. అంతర్జాతీయ కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వృత్తి కళలపై ఆధారపడిన కుటుంబాన్ని సత్కరించడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ జిల్లా మహిళా కన్వీనర్ కళ్లెం ధర్మనీల, ధర్మానంద్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, కన్నబోయిన నరసింహ,శివ, నోముల తిలక్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కేటీఆర్ కు వినతి

*రామన్నపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తెలంగాణ ఉద్యమకారులు కృషి చేశారని వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ కే.టీ.ఆర్ ను కోరారు బి.ఆర్.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మంగళవారం హైదరాబాదులో కలుసుకొని తమ సమస్యలపై వినతి పత్రాన్ని చాంద్ అందించారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు పింఛన్లు హెల్త్ కార్డులు ఇప్పించేలా చూడాలని ఈ సందర్భంగా కేటీఆర్ ను కోరారు. ఉద్యమకారుల త్యాగాలను ఎప్పటికీ మరవరాదని నికార్సైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు చాంద్ విలేకరులకు తెలిపారు.




## ఇన్సూరెన్స్ కంపెనీలు రైతులను ఆదుకోవాలి

వేములపల్లి,అక్టోబర్ 28ప్రభాతవార్త

వర్షాలు సమృద్ధిగా కురిసి,సాగర్ ఆయకట్టు కింద, రాష్ట్ర వ్యాప్తంగా అధిక మొత్తంలో నాట్లు వేసిన తర్వాత ప్రభుత్వ నిరక్ష ్య వైఖరితో, సకాలానికి యూరియా సరఫరా చేయలేకపోవడంలో విఫలమైనారు.రైతు విషయానికొస్తే బ్యాంకర్లు కూడా రుణాలు ఇచ్చే సందర్భంలో ఇన్సూరెన్స్ ని కేటాయించుకుంటున్నారు, ఒకవైపు రైతులకు యూరియా సరఫరా చేయలేక, నకిలీ పురుగుమందులతోటి నాన తిప్పలు పడినా బ్యాంకర్లు కూడా పంట రుణం మంజూరు చేసేటప్పుడు ఇన్సూరెన్స్ కేటాయించుకుంటున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితి వచ్చినప్పుడు ఆయా ఇన్సూరెన్స్ కంపెనీలు రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, ఇన్సూరెన్స్ ఉసే లేకుండా పోతుంది ఇన్సూరెన్స్ ల పేర్లతోటి రైతాంగానికి ఇవ్వకుండా కోట్లాది రూపాయలు ఇన్సూరెన్స్ కంపెనీలు దోచుకుంటున్నారని,ఒకవైపు తడిసిన ధాన్యం పేరుతోటి కరాబయిన ధాన్యం పేరుతోటి క్రిమిసంహారక మందుల



తోటి పాటుగా మేమేం తక్కువ కాదని ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా రైతుల దగ్గర దోచుకుంటున్నాయని,సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చల్లబొట్ల ప్రణీత్ రెడ్డి వద్దగాని సైదులు అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సిపిఎం నాయకులు పుట్ట రేణయ్య, దీకొండ భూపాల్, వెంకటేశ్వర్లు,బిక్షం పాల్గొన్నారు.

## ఆయప్ప ఆలయం లో మహా అన్న దానం

మిర్యాలగూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

పవిత్ర కార్తీక మాసం శుభవేళ మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మండల కాల అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 7 వ రోజు సుమారు 3,000 మంది స్వాములకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డితో కలిసి మాజీ మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వాములకు మండల కాల అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. స్వామి వారికి నైవేద్యాన్ని వార్డ్ ఇన్చార్జిలు. బల్గురు శ్రీనివాస్. గొట్టిముక్కల లక్ష్మణ్. సోమ గాని శ్రీనివాస్,సిద్దు నాయక్ లు పూజలో పాల్గొని నైవేద్యం సమర్పించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు. గురుస్వాములు నాయుడు, నాగరాజు, అశ్వన్ మిత్ర. భాస్కర్ రావు,శేఖర్,శ్యాంసుందర్ రెడ్డి, యశ్వంత్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఖోఖో రాష్ట్ర ఛాంపియన్ వైశాలి కి పలువురి అభినందనలు

మిర్యాలగూడ, అక్టోబర్ 28. ప్రభాతవార్త :



మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలానికి చెందిన నూకల వైశాలి రాష్ట్ర ఖోఖో కెప్టెన్ గా ఎంపిక కావడం పట్ల దామరచర్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అరుణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో అన్ని స్థాయిల్లో ఖోఖో విభాగంలో రాష్ట్రం తరఫున ఆడిన ఆమె తమ చక్కని ప్రతిభతో ఎన్నో అవార్డులను అందుకున్నట్లు తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని పూరీలో మార్చి 31 నుండి ఏప్రిల్ వరకు నిర్వహించిన 5వ సీనియర్ నేషనల్ క్రీడలతోపాటు, కర్ణాటక రాష్ట్రంలోని సౌత్ జోన్ 31 సీనియర్ బ్రాంజ్ పథకాన్ని సాధించారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో వివిధ విభాగాల్లో నిర్వహించిన ఖోఖో క్రీడల్లో రాష్ట్రం తరఫున కెప్టెన్ గా జ ట్టును సమర్థవంతంగా ముందుకు నడిపించి ఎన్నో పథకాలు సాధించిన ఆమె మిర్యాలగూడ నియోజకవర్గానికే గర్వకారణం అన్నారు. ఆమెలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికి తీసి ఖోఖో క్రీడకు మెరుగులు దిద్ది ఆమెను జాతీయస్థాయిలో రాణించేలా దాతలు ముందుకు వచ్చి ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సుజాత, పిడి పార్వతి, కోచ్ నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

# ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి

### సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలి సమీక్ష సమావేశంలో ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించి గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షి ంచారు అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు జిల్లా ఎస్పీ నరసింహ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర నిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థం కలిగి ఉండాలి, పిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేసుకోవాలి, రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలి, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలి, కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలి, పోక్సో కేసుల్లో, మహిళా సంభంద కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలి అన్నారు.పోలీసు పని విభాగాల్లో సమర్థవంతంగా పని చేయాలి, పోలీసు వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షి ంచవద్దు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ వాహన దారులను ప్రజలను రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలి అని తెలిపినారు.ప్రయాణ సమయంలో ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనాలపై నిలబడి ప్రయాణం, ఎక్కువ మంది ప్రయాణం చేయడం ప్రమాదమని గుర్తు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షి ంచమని హెచ్చరించారు.ప్రజలకు సేవలు అందించే అవహానాలు పూర్తి కండిషన్ లో ఉండాలని వాటిని ఎక్కువ కాలం ఉపయోగించాలి ఎప్పటికప్పుడు నాణ్యత పరిశీలించుకోవాలి, సర్వీసింగ్ చేయించాలని డ్రైవర్లకు ఎస్పి సూచించారు. పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారిని ఎస్పి ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఇన్స్పెక్టర్లు శివశంకర్, ప్రతాప్ లింగం, రామకృష్ణా రెడ్డి, చరమందరాజు, నాగేశ్వరరావు, నరసింహారావు, రాజశేఖర్, వెంకటయ్య, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ ్మనారాయణ, ఎస్సైలు, ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచాలి

మిర్యాలగూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అఘాత్యాలను నిరోధించి వారికి అండగా ఉండేందుకు విద్యార్థి దశలోనే విద్యార్థినిలు చదువుతో పాటు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండి ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని మిర్యాలగూడ షీ టీం ఏ ఎస్ ఐ తబిత అన్నారు. జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు వలయాధికారి కరుణాకర్, ఎస్సై వెంకటేశ్వర్లుల సూచనలతో మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రి పాలెం శివారులో గల కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం విద్యార్థినులకు షీ టీం చేపట్టే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, అఘాయిత్యాలపై అవగాహనతో కూడిన అప్రమత్తంగా ఉండాలని అందుకు షీ టీము, పోలీస్ శాఖ అందిస్తున్న పలు సాంకేతికతలను వినియోగించుకోవాలన్నారు. విద్యార్థినిలు తమ ఆత్మ రక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్ లతో పాటు 100,1930 తదితర హెల్ప్ లైన్లను అత్యవసర సమయాలలో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్, ఏఎస్ఐ షరీఫ్, ఎస్జి రవీందర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



ఐకెపి కేంద్రాలను 2004 లో తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పులవ ేణారెడ్డిఅన్నారు.మంగళవారం సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి, హనుమ తండా, బాలెంల గ్రామాలలో హకా, ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని, తేమ శాతం లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఐకెపి సెంటర్లలో ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా శ్రీరామ యజ్ఞ మహోత్సవం




**నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శ్రీరామ యజ్ఞం మూడవరోజు మంగళవారం నేత్రపర్వంగా నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఆలయ క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి, శ్రీ రామదండానికి పంచామృతాలతో అభిషేకం చేసి కదిలీఫలాలతో అలంకరణ చేశారు, అనంతరం ఆలయంలోని ఉత్స వమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిపై గొడుగు నీడన ఆలయం




చుట్టూ జైశ్రీరామ్ నినాదాలతో ప్రదక్షి ణలు చేశారు, ఆలయ ఆవరణలోని మంటపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండంలో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో శ్రీరామ యజ్ఞాన్ని నిర్వహించారు, ఆలయంలోని దేవతామూర్తులను తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి పోలి ఉండే విధంగా అలంకరించడంతో భక్తులు తన్మయంతో దర్శించుకున్నారు, అరటి పండ్లతో అలంకరించిన ఆంజనేయస్వామిని భక్తులు జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ దర్శించుకున్నారు, ఆలయంలోని దేవతామూర్తుల విశేష అలంకరణలతో, శ్రీరామ యజ్ఞం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఆలయం మొత్తం ఆధ్యాత్మికతసంతరించుకుంది ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతంసత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ రామచందర్ రావు, రాచకొండ నాగ మాధవరావు, రాచకొండ నరేష్, పులిజాల వెంకటరమణారావు, రాచకొండ రామ మోహన్ రావు, ఉప్పల కృపాకర్, గోల సుధాకర్, కొణతం చిన్న వెంకటరెడ్డి, బచ్చలకూరి ప్రకాష్ , కట్ట రామారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, కొనటం చిన్న లచ్చిరెడ్డి, కే సూరిబాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, కిషోర్, నిమ్మగడ్డ సుబ్బారావు, వెంకట్ రెడ్డి, భరత్, పవన్, స్థానిక ప్రముఖ వ్యాపారవేత్తలు, రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

## అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంపత్తేపురం గ్రామంలో అంబేద్కర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మచ్చ పాపులు, దారా వెంకటేష్ ఆరే పెద్ద సైదులు ఆరే శ్రీకాంత్ మచ్చ కిరణ్ మచ్చ పెద్ద శ్రీనువట్టేపు సుందరయ్యరమేష్ నాగరాజు శ్రీ మోహన్ రాంబాబు ఉపేందర్ జీవన్ శ్రీను రమణ మరియమ్మ పద్మ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల నుండి చెరువులను పరిరక్షించాలని మంత్రికి వినతి

**నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త**



ఉచిత చేప పిల్లలు వద్దని కబ్జాకోరల నుండి చెరువులను పరిరక్షి ంచాలని. ఒకే రకమైన లీజు వసూళ్ళు చేయాలని రాష్ట్ర మత్స్య సహకార శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి సూర్యాపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా ప్రమోటర్ పేరబోయిన వీరయ్య కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్యకారులను ప్రోత్సహించడం కోసం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది కానీ పంపిణీ చేసే చేప పిల్లల్లో పూర్తి నాణ్యతాలోపంతో పంపిణీ జరుగుతుండటంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారనీ. ఉచిత చేపపిల్లల పంపిణీ కాకుండా సొసైటీలకు సబ్సిడీ ఇచ్చే మొత్తాన్ని ఆయా సొసైటీలకు అందజేస్తే వాటికి తోడు అదనంగా కొంత డబ్బును కలుపుకొని నాణ్యమైన చేప పిల్లలను కొనుగోలు చేసినట్లయితే మత్స్యకారులకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ఊర చెరువులు ఎక్కువచోట్ల కబ్జాలకు గురవుతున్నాయని పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోకపోవడంతో కబ్జాదారులు యదేచ్ఛగా ప్రతి సంవరత్సము చెరువు నీరు తగ్గిన సమయములో కబ్జాలు చేస్తున్నారనీ. అందుకోసం హైడ్రా మాదిరిగా కబ్జాల నుండి చెరువులకు హద్దులను ఏర్పాటు చేసి రక్షి ంచాలని, ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తతంగా ప్రభుత్వ లీజు వసూళ్ళ విషయములో వ్యత్యాసాలు ఉన్నాయని విస్తీర్ణం ఒకటే ఉన్నప్పుడు లీజుల్లో వ్యత్యాసం వల్ల సొసైటీలకు ఆర్థిక భారం పడుతుంది ఒకే లీజు పద్ధతిని ప్రవేశపెట్టేలా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**నేరేడుచర్ల అక్టోబర్ 28 ప్రభాత వార్త**



రాష్ట్రంలో కురుస్తున్నమ్ముథతుఫాన్ ప్రభావానికి నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు డిమాండ్ చేశారు, మంగళవారం నేరేడుచర్ల లో సిపిఎం పార్టీ బృందం పడిపోయిన పంట పొలాలను పరిశీలించి నసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట తీరా చేతికి వచ్చే సమయానికి ముంథతుఫాన్ రావడంతో పండిన వరి పంట పూర్తిగా నేల పాలు అయిందని వెంటనే ప్రభుత్వం నష్టపోయినరైతాంగానికి ఎకరాకు 20000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు, వరి పంటకు పెట్టుబడి మొత్తం పెట్టి తీరా పంట చేతికి వచ్చే సమయానికి తుఫాను వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని తడిసిన మొలకెత్తిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ పంట పొలాలను పరిశీలించిన వారిలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ సిపిఎం పట్టణ నాయకులు కుంకు తిరుపతయ్య నీలా రామ్మూర్తి గుర్రం ఏసు తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకము..

**హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 28,ప్రభాతవా**



మ్తండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దేవాలయం లో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అర్చకులు 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, యరగాని గురవయ్య, సురభి సైదులు, కర్నాటి శ్రీనివాస్, పద్మ , శ్రీనివాస్, కవిత, గుర్రం వెంకన్న, బ్రహ్మం, పెనుబల్లి వెంకన్న, వీరబాబు, సైదులు, ముడుంబై లక్ష్మి, అనసూర్యమ్మ, అరుణమ్మ, పద్మ, సరిత, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ఉపేందర్, అయ్యప్ప మాలదారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

**మేళ్ళచెర్వు అక్టోబర్ 28ప్రభాత వా**

స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయములో కార్తీక మంగళవారం సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణములు అభిషేకములు, తమలపాకులతో అర్చనలు, గోమాతకు ప్రత్యేక పూజలు, కార్తీకదిపోత్సవములు, దైవ నామ స్మరణ భజనలు, మంగళ హారతులు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, ఆరధనలు, వైభవంగా జరిగాయి. శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత, శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీ షిరిడి సాయిబాబా శ్రీనగర్ కాలనిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ప్రియా నగంలో శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణ, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్సవ అభిషేకములు, ఆకాశ దీపోత్సవములు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి: నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూనరెడ్డి కొండారెడ్డి, లంకెల సర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## నాగన్న త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 28,ప్రభాతవా**



ఇటీవల ప్రమాదశాత్తు గాయపడిన ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ త్వరగా కోలుకోవాలని గోపాలపురం గ్రామంలోని శ్రీ అభయాం జ నేయ స్వామి దేవాలయంలో పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కార్మికులకు ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి కృషి చేసే గొప్ప వ్యక్తి నాగన్న అని ,అలాంటి వ్యక్తి తొందరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సలిగంటి జానయ్య, మేకపోతుల వీరబాబు గౌడ్, అమరబోయిన ప్రసాద్, గడ్డం నాగరాజు, శీలం రాజు, ముత్యాల వీరయ్య, ఆకుల వెంకటేశ్వర్లు , మోదాల సీతారాములు, అంజి సోమగాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పుస్తక పఠనం తో విజ్ఞానాన్ని మరింత పెంచుకోవచ్చు : ఏసీపీ



**యాదగిరిగుట్ట, అక్టోబర్, 28,ప్రభాతవార్త:**
పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించు కొనేందుకు ఉపయోగ పడు తుందని యాదగిరిగుట్ట అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ ఏ సి పి శ్రీనివాస్ నాయుడు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట లో నవ చేతన సంచార పుస్తకాల యంను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సాంకేతిక, సామాజిక, శాస్త్రీయ అంశాలు పిల్లలకు ,కుటుంబానికి సంబంధిం చిన అనేక పుస్తకాలు సమాజం లోకి తీసుకురావడంలో భాగంగా నవ చేతన విజ్ఞాన కేంద్రం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. సంచార పుస్తకాలయం ను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు అనేక పుస్తకాలు ముఖ్యంగా ఉద్యోగాలకు సంబంధించిన కాంపిటేటివ్ పుస్తకాలు కూడా ఇందులో అందుబాటులో ఉంచారన్నారు ఇలాంటి పుస్తకాలను ప్రజలందరూ కుటుంబ సమేతంగా సందర్శించి మంచి మంచి పుస్తకాలను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ భాస్కర్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గోద శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్ సిపిఐ మున్సిపల్ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, నాయకులు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారి మాటూరి మల్లయ్య, అరె పుష్ప, గోపగాని రాజు, కోకల రవి, మునుకుంట్ల నరసమ్మ, గుండు వెంకటేష్, అనంతుల నరసింహ, వెంకటేష్, రాములు, సత్తిబాబు, చందు నాయక్, తదితరులు పాల్గొనారు.




## మల్లాపురం ఉన్నత పాఠశాలకు స్టడీ చైర్లు ప్యాడ్స్ బహుకర ణ

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**
యాదగిరిగుట్ట మండలం మల్లాపురం ఉన్నత పాఠశాలకు సోమవారం స్టడీ చైర్లు ప్యాడ్స్ బహూకరించారు. గతంలో మల్లాపురం ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చిన మాట ప్రకారం ఆలేరు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాబోయే ఎస్ఎస్సి పరీక్షల్లో అధిక మార్కులు సంపాదించిన ముగ్గురికి బహుమతులను అందజేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వల రాములు మాట్లాడుతూ మంగ కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగ అరుణ్ ,కళ్లెం మంజునాథ్, శివాజీ ,వినయ్, శివ ,సాయి, వినయ్ ,బన్నీ, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పెరిక సంఘ మహిళా ప్రధాన కార్యదర్శిగా వరలక్ష్మి

**రాజాపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర పెరిక (పురగిరి క్షత్రియ) సంఘ మహిళా ప్రధాన కార్యదర్శిగా రాజాపేటకు చెందిన మంచాల వరలక్ష్మి మ్మ ఎన్నికయ్యారు. హైదరాబాదులో సోమవారం జరిగిన సంఘ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏకగ్రీవంగా ఆమెను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంచాల వరలక్ష్మి మ్మ కృతజ్ఞతలు తెలుపుతూ తన ఎంపికకు కృషి చేసిన వారి నమ్మకాన్ని వమ్ము చేయబోనని పదవికి పూర్తి న్యాయం చేస్తూ విశ్వాసంతో అప్పగించిన బాధ్యతలు నిర్వహించనున్నట్లు మహిళల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేయనున్నట్లు చెప్పారు. వైద్య విద్య సంక్షేమ పరంగా మహిళలకు తగు సహాయ సహకారాలు అందించినట్లు మంచాల వరలక్ష్మి మ్మ చెప్పారు. మంచాల వరలక్ష్మి మ్మ ఎంపిక పట్ల రాజపేట మండలంలోని అన్ని పార్టీల వివిధ సంఘాల మహిళా నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన కమిటీ ఎన్నిక....



**ఆలేరు, అక్టోబర్ 28,ప్రభాతవా**
ఆలేరు పట్టణంలో లైట్ మోటార్ వెహికల్, డ్రైవర్ అండ్ ఓనర్స్ యూనియన్ మంగళవారం రోజున పద్మావతి గార్డెన్లో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా. ముత్యం రామచందర్, గౌరవ అధ్యక్షులు గోరంట్ల రాజు, నీలంపల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు గౌడ అశోక్, ప్రధాన కార్యదర్శి. పోతు ప్రవీణ్, కోశాధికారి. దొంతుల రాము, ప్రచార కార్యదర్శి కోట ప్రదీప్, సంచాలకుడు ఆలేటి సతీష్, నూతన ఓనర్ అధ్యక్షులు గా ఎండి మక్బుల్, ఉపాధ్యక్షులు చక్కరాజు, ప్రధాన కార్యదర్శి. దొంతుల ఎలేష్, కోశాధికారి యాట కిషోర్, ప్రచార కార్యదర్శి నాగరాజు దాసరి, గౌరవ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, ఆర్ గణేష్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. లైట్ మోటర్ హెవీ వెహికల్ డ్రైవర్ అండ్ ఓనర్ యూనియన్ అసోసియేషన్ కు అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.

## సీసీఐ కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి

**ఆలేరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**



రైతులు తమ పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మండలం శారజీపేట గ్రామంలోని శ్రీనిధి పత్తి మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు క్వింటాలుకు రూ. 8,110 మద్దతు ధరను ప్రకటించిందని, రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేసుకుని బుకింగ్ తేదీ ప్రకారం తేమలేని పత్తిని సీసీఐ కేంద్రాలకు తెచ్చి విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, డైరెక్టర్ చిలుక కిష్టయ్య, ఎగ్గిడి యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, యువ నాయకులు ఉట్కూరి సురేష్, సుంకరి విక్రమ్, బండి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండి పద్మ పర్వతాలు, నిర్వాహకులు శ్రీనివాస్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రాజపేట నాయకులు



**రాజపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్ గూడ అహ్మద్నగర్ లో నవీన్ యాదవ్ గెలుపు కొరకు మంగళవారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఓటర్లు అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు

## త్వరలో మిగిలిన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి : జెసి వీరారెడ్డి



**రాజాపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**
రాజపేట మండలంలో ఐకెపి ద్వారా నిర్వహించబడే మిగిలిన ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభించాలని జెసి వీరారెడ్డి తెలిపారు. మంగళవారం రాజపేట మండలం రఘునాథపురం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న కుప్పలను ఆయన పరిశీలించారు. బుధవారం రోజు రఘునాథపురం కేంద్రం ప్రారంభమవుతున్నట్లు చెప్పారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని బిఎల్ఓ ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడి తగు సూచనలు ఇచ్చారు. బిఎల్వోల అనుమానాలను నివృత్తి చేశారు. తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, నాయబ్ తహసిల్దార్ ఉపేందర్, ఏఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐలు రమేష్, నర్సింలు తదితరులున్నారు.

## వ్యాసరచన పోటీలు

**ఆలేరు, అక్టోబర్ 28, ప్రభాతవా**



పోలీసు అమరవీరులు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలేరు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల, వీఆర్ జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల ముప్పు నివారణలో పోలీసుల పాత్ర విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలి అనే అంశాలపై విద్యార్థులు వ్యాసరచన చేశారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ యాలాద్రి మాట్లాడుతూ. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, పోలీసులే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉండి, క్రీడలు, పఠనం, సేవా కార్యక్రమాల వైపు దృష్టి పెట్టాలని సూచించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ. కార్యక్రమంలో ఎస్ ఐ వినయ్, నాలం అయ్యప్ప, కాలేజీల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సైకిళ్లపై ప్రజల మధ్యకు పోలీసులు

**రాజాపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**
సైకిళ్లపై మండలంలోని పలు గ్రామాలలో ప్రజల వద్దకు వెళ్లిన



పోలీసులు వారితో మమేకమై అవసరాలు అడిగి తెలుసుకున్నారు. సిపి ఆదేశాల మేరకు పోలీసు స్మరక దినోత్సవం పురస్కరించుకొని ఎస్సై అనిల్ కుమార్ పోలీసు సిబ్బంది సైకిళ్లపై పలు వాడలలో తిరిగారు. ప్రజలను పలకరిస్తూ వారి అవసరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఆలకించారు. ఇలాంటి కార్యక్రమం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ప్రజలు ఈ సందర్భంగా అన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ

**తుర్కపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవా**
ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారిరామచంద్రారెడ్డి అన్నారు. తిరుమలపురం గ్రామంలో జాతీయ పశు వ్యాధులు నివారణ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ రామారావు, పశువైద్య సిబ్బంది శేఖర్, రాఘవేందర్ ,షంషద్దీన్ ,వీరు, పెండెం ప్రవీణ్, మహేష్, పాల్గొన్నారు



# రైతులు పండించిన ధాన్యం ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

*నూతనకల్.... అక్టోబర్ 28 ప్రభాతవార్త..*

. రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని బక్కహేమ్లల తండాలో ఎం డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూసుకోవాలని వర్షాలు ఉండడంతో అధికారులు



రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గూగులోతు కృష్ణానాయక్ శంకర్ నాయక్ నరసింహ అచ్చలి రాజు నాయక్ మాన్య నాయక్ మదర్ లక్పతి వెంకన్న కృష్ణ నవీన్ రాము శ్రీకాంత్ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఆర్డీవో వేణు మాధవరావు.



*.నూతనకల్.. అక్టోబర్ 28 ప్రభాతవార్త.*

.రైతులు అధికారులు వర్షాలు పడుతున్న కారణంగా అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవరావు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగుతున్న విధానాన్ని ఆయన సమీక్షి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.మొంథా తుఫాను ప్రభావం నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద నీటి నిల్వలు లేకుండా చూడడం,దాన్యం తలవకుండా తగిన కవర్లు, టార్పాలిన్ పట్టాలను ఏర్పాటు చేయడంతో పాటు వాతావరణ పరిస్థితులపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ధాన్య స్వీకరణ, ధాన్యం నిలువలు,తూకం, దాన్యపు నాణ్యత పరీక్ష,తేమ శాతం వంటి అంశాలను నిర్వాహకులు పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించి చూశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,ఏపీఎం వెంకట్ రెడ్డి,ఆర్ ఐ లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హోటల్లో డొమెస్టిక్ గ్యాస్ వాడకం

మామూళ్లతో సివిల్ సప్లై అధికారులు.

నామమాత్రం తనిఖీలు చేస్తున్న అధికారులు.

ఈ మండలానికి డిడిసిఎస్ ఎక్కడ..

*తిరుమలగిరి అక్టోబర్ 28 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలోని వివిధ హోటల్లో డొమెస్టిక్ సిలిండర్లతోనే గ్యాస్ను వాడుతున్నారని మండలంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు హోటల్కు మరియు ఇతర అవసరాల కొరకు కమర్షియల్ గ్యాస్ ను ఉపయోగించవలసి ఉన్నప్పటికీ వీటన్నిటిని పక్కనపెట్టి ప్రతి హోటల్లో డొమెస్టిక్ గ్యాస్ ను ఉపయోగిస్తున్నారని వీటన్నిటిపై నియంత్రణ లేకపోవడమే ఈ డొమెస్టిక్ వాడకం ఎక్కువగా జరుగుతుందన్నారు మనలో ప్రజల ఆరోపిస్తున్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ సమీపానమ తోపాటు మండలంలో ఏ మూలకు వెళ్లిన ఏ హోటల్స్ వెళ్లిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ దర్శనమిస్తుందన్నారు వీటన్నిటికీ గతంలో ఇక్కడ ఒక సివిల్ సప్లై డిటిసిఎస్ అనే అధికారి ఉండడంతో వారానికి ఒకటో రెండు సార్లు తనిఖీలు నిర్వహించేవారు అప్పట్లో డొమెస్టిక్ సిలిండర్ల వాడకం తక్కువగా ఉండేది కమర్షియల్ సిలిండర్లు కంపల్సరీ వాడేవారు కానీ ఇక్కడ ఇప్పుడు పనిచేసే అధికారి ఎవరో ఎవరికీ కూడా తెలియదు కానీ ఆయన ఏదో ఒక సమయాన వచ్చి డొమెస్టిక్ సిలిండర్లు వాడే హోటల్స్ వద్ద తనిఖీల పేరుతో మామూలు తీసుకొని వెళ్ళిపోతున్నారని ప్రజలలో చర్చనీయాంశంగా మారింది ఇలాంటి అధికారులు ఉన్నంతకాలం డొమెస్టిక్ గ్యాస్ లపై నియంత్రణ ఉండదని ఇలాంటి అధికారులపై చర్య తీసుకోవాలని ఇక్కడి మండల ప్రజలు కోరుతున్నారు. అదే కాకుండా డొమెస్టిక్ వాడకం హోటల్ వాళ్ళు వాడడంతో కొన్ని సందర్భాలలో గృహ అవసరాలకు సమయానికి దొరకడం లేదని ప్రజలలో చర్చగా మారింది ఇలాంటి డొమెస్టిక్ గ్యాస్ వాడుతున్న హోటల్స్ పై రైడింగ్ నిర్వహించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల ప్రతిభకు ఫిదా

విద్యార్థులకు చక్కని విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రశంసించిన

కలెక్టర్ తేజస్ నంద్ లాల్

*జాజి రెడ్డిగూడెం అక్టోబర్28(ప్రభాత వార్త)*

ఆయనకు చదవంటే ప్రాణం విద్యార్థులు అంటే ఇష్టం.ఆయన జిల్లాకే బాస్ . అయితేనెం విద్యార్థులు కనబడగానే తానొక ఉపాధ్యాయుడిగా మారిపోతాడు. ఆయనే మన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .ఆయన ఎక్కడికి వెళ్లినా తప్పనిసరిగా ఒక పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటిస్తే కానీ తృప్తి చెందదు.చదువే అన్నింటికీ మూలమని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రతిరోజు తన పర్యటనలో భాగంగా ఒక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు తానే ఒక ఉపాధ్యాయుడిగా మారతారు.ఇందులో భాగంగానే మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, జాజిరెడ్డిగూడెం మండలం, రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. వెంటనే 4,5 తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. వారితో ఇంగ్లీషు చదివించి తెలుగులో అర్థాలను అడిగి తెలుసుకున్నారు. అంతటితో ఆగకుండా గణితంలో సంకలనం, వ్యవకలనం, గుణాంకాలను బోర్డు పై లెక్కలు చేయించి వారితోనే సమాధానాలు రాబట్టారు. ఒక ఉపాధ్యాయుడి మాదిరిగా ప్రతి విద్యార్థి నోట్ బుక్స్ తీసుకొని పరిశీలించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు సరైన సమాధానాలు చెప్పడం, చక్కగా రాయడం, మంచి ప్రతిభను చూపించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ సంతోషంతో విద్యార్థులకు బహుమతులను అందజేశారు."ఉపాధ్యాయులంటే ఇలా ఉండాలి .ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థులు చదువులోనే కనిపిస్తుంది. ఎప్పటికీ ఇలాగే బోధించండి. మంచి పేరు తెచ్చుకోండి" అని ఉపాధ్యాయులు ధర్మయ్య, నీరజ, సుధారాణి, వెంకన్న లను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తుండడం పట్ల దానివల్ల విద్యార్థులు బాగా చదువుతూ ఉండడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.అభివృద్ధికి చదువే కారణం అని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ ప్రతి విద్యార్థికి కింది తరగతి నుండే చదవడం, రాయడం రావాలని, అలాగే గణితం, ఇంగ్లీష్ లాంటి సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత తరగతుల్లో ఆయా సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధిస్తారని అంటారు. ఇందులో భాగంగానే ప్రతి పాఠశాలలో తాను వెళ్లినప్పుడు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షి ంచడం, ఉపాధ్యాయులకు ఆ విధంగా బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించడం చేస్తున్నారు .బాగా చదివే పిల్లలను ప్రశంసించడమే కాకుండా, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసి వారు ఇంకా బాగా చదివే విధంగా ప్రోత్సహిస్తున్నారు.జిల్లా కలెక్టర్ వెంట డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ధర్మయ్య, ఉపాధ్యాయనీలు నీరజ, సుధారాణి, వెంకన్న ఉన్నారు







# గొట్టిపర్తి లో ఉచిత ఐ క్యాంప్

*తుంగతుర్తి. అక్టోబర్ 28. ప్రభాతవార్త.*

లయన్స్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఈ నెల 31 న శుక్రవారం గొట్టిపర్తి లో ఉదయం 9 గంటలకు, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచితంగా ఐ క్యాంపు పరీక్షలు, ఆపరేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తుంగతుర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పాలవరపు సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని గొట్టిపర్తి, మానాపురం, రావులపల్లి, బాపన్ భాయ్ తండ, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావున తుంగతుర్తి మండల లైన్స్ క్లబ్ సభ్యులు శుక్రవారం ఉదయం సకాలంలో హాజరై ,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్యేకంగా కోరారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ రాష్ట్రంగా తీర్చిదిద్దాలి



*తుంగతుర్తి . అక్టోబర్ 28. ప్రభాతవార్త.*

గాలికుంటు వ్యాధి నివారణరాష్ట్రంగా తీర్చిదిద్దాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సంగెం గ్రామం లో నిర్వహించిన గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ జరిగితే పాల ఉత్పత్తి పెరుగుతుందని అలాగే ఇతరరదేశాలకు మాంసం ఎగుమతి చేసి రైతులు అధికాద ాయంపొందవచ్చునని అన్నారు ప్రతి ఒక్క రైతు తప్పకుండా తమ పశువులకు టీకాలు వేయించాలని అన్నారు. గ్రామంలో 18 తెలపశువులకు 64 నల్ల పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు తెలిపారు కార్యక్రమంలో డాక్టర్ నరేష్,వి ఏ ఎన్ రవికుమార్, ఓ ఎస్ నాగరాజు ,పశు మిత్ర గణిత ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

*పెన్ పహాడ్, అక్టోబర్ 28 (ప్రబాత వార్త)*



రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు అని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి,సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనాజిపురం, మహమ్మదాపురం గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులకు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, తహసిల్దార్ ధరావత్ లాలునాయక్, ఎంపీడీవో జానయ్య, ఏపిఎం అంజయ్య, ఏవో అనిల్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ దామోదర్ రెడ్డి, ఆర్తి కేశయ్య, ఏఈఓ మురళి,సంఘ బంధం అధ్యక్షురాలు మంజుల, సీసీ పద్మ,భూక్య శివ నాయక్, పిన్నమనేని కోటేశ్వరరావు, కొండేటి పవన్, కొండేటి బిక్షం రెడ్డి, నగేష్, సందీప్ రాథోడ్, ఐకెపి నిర్వాహకురాలు ధనలక్ష్మి మ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

రక్తదాన శిబిరంను ప్రారంభించిన ఏసీపీ మధుసూదన్ రెడ్డి





చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

రక్తదానం మరొకరికి ప్రాణదానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాలలో భాగంగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ను ఏసీపీ మధుసూదన్ రెడ్డి ప్రారంభించి తాను కూడా రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రక్తం దానం చేయడం వల్ల ఆపద సమయంలో ఎన్నో పేద కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాములు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్, ఎస్ఐ లు కే యాదగిరి, సిహెచ్ రమేష్, అజయ్ భార్గవ్, కె ఉపేందర్ రెడ్డి, ఎస్ కృష్ణమాల్, డి నర్సిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఏఎస్ఐ లు శ్రీనివాస్, జానయ్య, కరుణాకర్, సివిల్, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బందితో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించి తమ బాధ్యతగా భావించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి చౌటుప్పల్ పోలీస్ శాఖ తరపున ఇన్స్పెక్టర్ మన్మథకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

బీబీనగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:



విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని సీఐ యం. ప్రభాకర్ రెడ్డి అన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తాలో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ చైనా సరిహద్దుల్లోని ఆక్సారు చిన్ వద్ద 1959 అక్టోబర్ 21న పంజాబ్ డి.ఎస్.పి కరమ్ సింగ్ నేతృత్వంలోని సిఆర్ పిఎఫ్ బృందం గస్తీ కాస్తుండగా సియాచిన్ ఆక్రమణకు చైనా దాడులకు దిగిందన్నారు. వీరిని ఎదుర్కొంటూ చేసిన పోరాటంలో పదిమంది సిఆర్పిఎఫ్ పోలీసులు అమరులయ్యారన్నారు. వారి సేవలను స్మరిస్తూ అప్పటినుంచి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. పోలీసు వ్యవస్థ ప్రజల భద్రత కోసం 24 గంటలు పని చేస్తుందన్నారు. శాంతి భద్రతల కోసం పౌరుడు బాధ్యతగా తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎన్. రమేష్, నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, దేశం విజయ్ గౌడ్, కొలను నిఖిల్ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్తా



మన్నపేట తహసీల్దార్ కార్యాలయన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయంలో జనన, మరణాల, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల, భూ భారతి, బియాండ్ ఎస్. ఎల్. ఏ కింద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు.ధ్రువీకరణ పత్రాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వారం రోజుల్లో వారి పనులు పూర్తి చేయాలని తెలిపారు. పెండింగ్ లో పెడితే క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్తగా వచ్చిన జీ.పీ.ఓ లకు ఆర్.ఐ లు ట్రైనింగ్ ఇవ్వాలని ఆదేశించారు.మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై ఎంపీడీఓ రాములు ను అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలని సూచించారు.బి.ఎల్.ఓ లు చేస్తున్న ఓటర్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఆయన వెంట తహసిల్దార్ లాల్ బహదూర్ సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

గుండాల, అక్టోబర్ 28 ప్రభాతవా

గుండాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ, మోడల్ స్కూల్, బీసీ బాలుర హాస్టల్ , సీతారాంపురం గ్రామంలోని ఎస్సీ బాలుర హాస్టల్లను వైద్య బృందం సందర్శించింది. విద్యార్థుల ఆరోగ్య స్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు అందించారు.వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి,చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. గుట్కా, పాన్ పరాగ్, సిగరెట్, బీడీ, మత్తు పదార్థాలు, గంజాయి వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులను హెచ్చరించారు. యువత చెడు స్నేహితుల ప్రభావంతో చెడు అలవాట్లకు బానిసవుతున్నారని, అలాంటి పరిచయాలను జాగ్రత్తగా నివారించాలని సూచించారు.ఉప్పు వినియోగంలో జాగ్రత్తగా ఉండి అయోడిన్ కలిగిన ఉప్పును వాడితే ఆరోగ్యానికి మేలు కలుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాలు, మద్యపానాలు శారీరక , మానసిక ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాము, కేజీబీవీ ఎస్ఓ విజయలక్ష్మి ్ర, బీసీ హాస్టల్ వార్డెన్ కిరణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. వెంకటేశం, ఎం.ఎల్.హెచ్.పి. ఏ. రాజేశ్వరి, సి.హెచ్. యమునా, బి. నవనీత, స్థానిక పీహెచ్సి సిబ్బంది , ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవ వేడుకలు


భువనగిరి రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త



:రాచకొండ పోలీస్ కమిషినర్ సుధీర్ బాబు సూచనల మేరకు భువనగిరి ట్రాఫిక్ ఎ సి పి ప్రభాకర్ రెడ్డి ఆద్వర్యంలో మంగళవారం భువనగిరి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, సబ్ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్,ప్రవీణ్, ట్రాఫిక్ సిబ్బందితో పాటు ఆటో యూనియన్ డ్రైవర్ లు సంయుక్తంగా పోలీసు అవసరమా దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమములో ట్రాఫిక్ సిబ్బంది, ఆటో యూనియన్ డ్రైవర్లు అసోసియేషన్ సభ్యులు,ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## హలో విద్యార్థి చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

బీబీనగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:



పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేడు బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో చేపట్టే హలో విద్యార్థి చలో కలెక్టరేట్ కార్యక్రమం విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట ్లాడుతూ ఆయన ప్రభుత్వం ఒకవైపు గురుకుల పాఠశాలలను నిరక్ష ్యం చేస్తూ మరో వైపు పేద విద్యార్థుల కు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వక విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆరోపించారు. నేడు జరిగే కార్యక్రమాన్ని విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు విజిలెన్స్ అవగాహన వారోత్సవం సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుంచి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు విజిలెన్స్‌పై వ్యాసరచన పోటీలు కూడా నిర్వహిస్తున్నామని వివరించారు.కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించగా, విజిలెన్స్‌కు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్ 14432ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి ఏ.సి.పి. సైదులు, జేపీసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 30న జరిగే జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 28, (ప్రభాత వార్త)*

ఈనెల 30న హుజూర్ నగర్ లో జరిగే జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం భవనంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో అగ్ర గ్రామీణ పోరాడి ప్రాణ త్యాగాలు చేసి అనేక ప్రజా సంఘాల నిర్మించి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసిన పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడి త్యాగాలు చేసిన పార్టీ ఈ దేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని ముగింపు సభ ఖమ్మంలో డిసెంబర్ 26న ఐదు లక్షల మందితో ఈ సభ నిర్వహించబోతుందని ఇది చరిత్రలో నిలిచిపోయే విధంగా జరపనున్నట్లు ఆయన తెలియజేశారు. అకాల వర్షాలు కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. ఈ వర్షాలతో వరి పంట పడిపోవడంతో పాటు రైతులు నష్టపోయారని రైతులలో సన్న, చిన్న కారు రైతులు, కౌలు రైతులు



ఎక్కువగా ఉన్నారని అన్నారు. నష్టపోయిన రైతులకు 20వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ పట్టణంలో జరుగుతున్న జిల్లా స్థాయి మండల, పట్టణ కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, శాసన మండల సభ్యులు నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ గన్నా చంద్రశేఖర్ పాల్గొంటారని తెలియజేశారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, పట్టణ కమిటీ సభ్యులు దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, గాలి కృష్ణ, చిట్టిప్రోలు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ డి సి ఎం యస్, పి ఎ సి ఎస్ వరి ధాన్యం కొనుగోలు

### కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ చామంతి నరేష్

*తిరుమలగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని మర్రికుంట తండా, బండ్లపల్లి, తాటిపాముల, సిద్ధి సముద్రం గ్రామపంచాయతీల లో ఎన్ డి సి ఎం యస్ (నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ), పి ఎ సి యస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ఒక్క కింటాకు ఏ గ్రేడ్ 2389 బి గ్రేడు 2369 రూపాయల చొప్పున ప్రతి గింజ ను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ మండల తహసీల్దార్ హరిప్రసాద్, వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, రెవిన్యూ అధికారి సుజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్



ప్రెసిడెంట్ దారావత్ జుమ్మిలాల్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు భాస్కర్ , నాయిని కృష్ణ, ధరావతు రాజశేఖర్, డి.టీకం, మున్సిపాలిటీ అధ్యక్షులు పేరలా వీరేష్, జిల్లా నాయకులు కందుకూరి అంబేద్కర్, యువజన నాయకులు బానోతు శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్లు బానోతు కృష్ణ నాయక్, లౌడియా రంజా, రైతులు బానోతు రాందాస్ నాయక్, నిమ్మ నాయక్, మాలోతు సోమ్లానాయక్, దారావతు తేజ్యానాయక్, వాల్యా నాయక్, భానోతు దేవా, వెంకన్న, రాజు, సుమన్,దూపటి వెంకన్న, సింగాల వెంకన్న, తాతరబోయిన నారాయణ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

రక్తదాన శిబిరంను ప్రారంభించిన ఏసీపీ మధుసూదన్ రెడ్డి

*చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



రక్తదానం మరొకరికి ప్రాణదానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాలలో భాగంగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ను ఏసీపీ మధుసూదన్ రెడ్డి ప్రారంభించి తాను కూడా రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఎసిపి



మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రక్తం దానం చేయడం వల్ల ఆపద సమయంలో ఎన్నో పేద కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాములు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్, ఎస్ఐ లు కే యాదగిరి, సిహెచ్ రమేష్, అజయ్ భార్గవ్, కె ఉపేందర్ రెడ్డి, ఎస్ కృష్ణమాల్, డి నర్సిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఏఎస్ఐ లు శ్రీనివాస్, జానయ్య, కరుణాకర్, సివిల్, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బందితో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించి తమ బాధ్యతగా భావించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి చౌటుప్పల్ పోలీస్ శాఖ తరపున ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## కపాస్ కిసాన్‌యాప్‌తో సంబంధంలేకుండా పత్తి కొనుగోలు చేయాలి

*చండూరు,28అక్టోబర్,ప్రభాతవార్త:*

ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన కపాస్ కిసాన్‌యాప్‌తో సంబంధంలేకుండా పత్తి కొనుగోలు చేయాలని రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలంటే కాపాస్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలనే నిబంధన సరికాదని అన్నారు.యాప్‌పై అవగాహన లేని రైతులు ఎలా నమోదు చేసుకుంటారని ప్రశ్నించారు.నమోదు నిబంధనలతో సంబంధం లేకుండా వ్యవసాయ అధికారిచే టోకెన్ ద్వారా పత్తి కొనుగోలు చేసేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.24గంటల్లో రైతుల అకౌంట్‌లో డబ్బులు జమచేయాలని డిమాండ్ చేశారు.పత్తి పంట తెగుళ్లబారినపడి నష్టపోయారని,రంగు మారిందన్న సాకుతో ప్రైవేట్ వ్యాపారులు రైతాంగాన్ని దగా చేస్తారని,సిసిఐ అధికారులు రంగు మారిన పత్తికిసైతం కనీస మద్దతు ధర చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న,ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్,మోగుదాల వెంకటేశం,సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ,సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,కల్లు గీతకార్మికసంఘం మండల అధ్యక్షులు టి.య ాదయ్య,రైతు సంఘం కె.నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

*మాడుగులపల్లి,అక్టోబర్ 28(ప్రభాత వార్త)*



ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని,తుపాను ప్రభావం తో వర్షాలకు ధాన్యం తడిసి, మొలకెత్తె అవకాశం ఉందని, ఆరుకాలం పండించిన పంట కళ్లల్లోనే ఉండటం తో రైతులు ఆందోళన చెందుతున్నారని, అధికారులు సత్వర చర్యలు తీసుకొని కాంటాలలో వేగం పెంచాలని, మాడుగులపల్లి ప్రాథమిక సహకార సంఘం,ధాన్యం కొనుగోలు కేంద్రంలో,ధాన్యాన్ని పరిశీలించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి. కార్యక్రమంలో ఆయనవెంట రైతు సంఘం నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, సీపీఎం మండల నాయకులు పుల్లెంల శ్రీకర్ తదితరులున్నారు.

## నేరాలు నివారణకు సీసీ కెమెరాలు

*అడ్డగూడూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*



నేరాల నివారణకు సీసీ కెమెరాలు తోడ్పడతాయని అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారాంత కార్యక్రమంలో భాగంగా బొడ్డుగూడెం స్టేజి జాతీయ రహదారిపై పోలీసుల చొరవతో గ్రామస్తుడు కూరాకుల హరి ప్రసాద్ సహకారంతో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను మంగళవారం ఎస్సై గ్రామస్తులు పోలీస్ సిబ్బందితో కలిసి ప్రారంభించారు.

## ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక కుంభం

*భువనగిరి రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త*



:తన కుమారుడి పెళ్లి సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నవంబర్ 7 న జరిగే తన కుమారుడు శ్రీరాం రెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

*నల్గొండ రూరల్ అక్టోబర్ 28, ప్రభాతవార్త:*



నల్గొండ రూరల్ మండలంలోని శేషమ్మ గూడెం (ఎస్టి కాలనీ) కి చెందిన సుంకరి సైదులు, తండ్రి రామయ్య కు చెందిన గేదె విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి కెళ్తే.. మంగళవారం సాయంత్రం రోజువారి విధంగా గేదె మేస్తుండగా బూరగండి సమీపంలోని ఎర్రయ్య స్మారక భవనం పక్కన గల ట్రాన్స్ఫార్మర్ కు ఎర్త్ తగిలి విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. పాడి గేదె మృతితో రూ. 50 వేల రూపాయలు నష్టపోయానని రైతు తెలిపారు. సంబంధిత విద్యుత్ అధికారులు ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించాలని రైతు కోరారు.

# హైదరాబాద్ అతి సమీపంలో, అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో

హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే.
సహజ సంపద నిండుగా ఉన్న అభివృద్ధి చెందని గ్రామాలు
నాలుగు లైన్ల రోడ్డుతో దశ మరేనా
. మండల అభివృద్ధి అడ్డుకుంటుంది కంపెనీ లేనా

బొమ్మలరామారం ప్రభాతవార్త : హైదరాబాదుకు అతి చెరువులో ఉన్న అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉంది మండలంలో సహజ సంపదలు నిండుగా ఉన్న గ్రామాల అభివృద్ధి అంతంత మాత్రమే ఉంది ఎటు చూసినా అభివృద్ధి మాత్రం జరగడం లేదు ప్రభుత్వాలు మారిన భారీ మెజార్టీ ఇచ్చిన మండలం ఇతర మండలాలతో పోలిస్తే వెనుకబడింది హైదరాబాద్ దగ్గర ఉండడంతో ఎంతో అభివృద్ధి చెందాల్సిన బొమ్మలరామారం మండలం అభివృద్ధికి నోచుకోలేక పోతుంది.



### నిండుగా సహజ సంపద:

మండలంలోని ఖనిజ సంపద. మట్టితో తయారీ ఇటుక సంపద నిండుగా ఉన్న హైదరాబాదులోని కీసర నాగారం బండ్లగూడ కుషాయిగూడ ఈసీఐఎల్ కొంపల్లి సుచిత్ర మేడ్చల్ ల్ లోని కొత్త ఇల్లు నిర్మాణాలు సిసి రోడ్లు మరియు రైల్వే కాంట్రాక్టుకు కావలసిన సంకర ఇటుక ఏ ఇల్లు కట్టుకోవాలి అన్న బొమ్మలరామారం మండలం నుండి కనిక సంపదతో పాటు ఇటికలు తో కట్టుకున్న ఇల్లులే దర్శనమిస్తాయి అంత సహజ సంపదను బొమ్మలరామారం మండలంలోని గ్రామాల నుండి ఇచ్చిన గ్రామాలకు మాత్రం రావాల్సిన రాయితీలు పన్నులు గ్రామపంచాయతీ అకౌంట్లో జమ కాకపోవడం విడ్డూరం 35 గ్రామపంచాయతీలలో 25 పైగా ప్రెషర్లు 30 పైగా ఇటుక బట్టీలు నిత్యం వంద రాజు లారీలు హైదరాబాద్ వైపే వెళ్తుంటాయి హెచ్ఎండిఏ ఉన్న ఆ నిధులు ఎటు పోతాయో తెలియని పరిస్థితి ఉంది అభివృద్ధి మాట పక్కన పెడితే సహజ సంపద కోల్పోయి ఉన్న అవకాశాలు పోతాయేమో అని మండల ప్రజలు అంటున్నారు....

### కూరగా యలు పండ్లు నిత్యం హైదరాబాద్

మండలం నుండి వందలాది బస్తాల కూరగాయలు నిత్యం మొండా మార్కెట్ నుండి కుషాయిగూడ మార్కెట్ వరకు నిత్యం వందల బస్తాల కూరగాయలు వెళ్తానే ఉంటాయి దాని ద్వారా కూరగాయలు సాగు చేసే వారికి కొంత ఉపాధిమిస్తున్న సరైన సమయంలో బస్సు సౌకర్యాలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు బంజారా జాతి కులస్తులు మండలంలో ఎక్కువగా ఉండటంతో సీజనల్ పండ్లు చిప్పల కాయలు మామిడి పండ్లు అల్లనేరేడు పండ్లు హైదరాబాద్కు చేరవేసి అక్కడ అమ్ముకుంటున్నారు సరైన బస్సు సౌకర్యం ఉంటే రైతులకు పండ్ల వ్యాపారస్తులకు వ్యాపారం జరిగి వారి కుటుంబాలు బాగుపడతాయి...

### నిత్యం హైదరాబాద్కు కార్మికులు

: హైదరాబాదులో పనిచేయడానికి నిత్యం వేలమంది హమాలి ప్లంబర్ పెయింటర్ కారు మరి బైక్ షో రూమ్లలో తోపాటు చదువుకోవడానికి ఉద్యోగాలు చేసుకోవడానికి వేలాది మంది హైదరాబాద్ కు వెళ్తానే ఉంటారు హైదరాబాద్ దగ్గర ఉండడంతో బాగుపడే అవకాశం ఉంటుందని నిత్యం వెళుతూనే ఉన్నా సరైన సౌకర్యాలు లేక కార్మికులు ఉద్యోగస్తులు విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అయినా ఈ మండలం వైపు ప్రభుత్వం రాజకీయ నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం విడ్డూరం....

### ఎమ్మెల్యే ఎంపీలకు బొమ్మలరామారం మండలం నుండే అధిక ఓట్లు

: భువనగిరి నియోజకవర్గం లో బొమ్మలరామారం మండలం అప్పట్లో కూడా ఆనాటి ఎమ్మెల్యే మాజీ మంత్రులకు బొమ్మలరామారం మండలం అధిక మెజార్టీ ఇచ్చి ఎమ్మెల్యేల ఎంపీల గెలుపులో కీలకంగా ఉండేది ప్రస్తుతం ఆలేరు నియోజకవర్గం లో బొమ్మలరామారం మండలాన్ని విలీనం చేసిన ఆలేరు నియోజకవర్గం నుండి ఎవరు ఎమ్మెల్యేగా పోటీ చేసిన బొమ్మలరామారం మండలం నుండి అధిక మెజార్టీ ఇస్తున్న ఎమ్మెల్యే ఎంపీలు బొమ్మలరామారం మండల అభివృద్ధికి తోడ్ప డకపోవడం బొమ్మ లరామారం మండల ప్రజలు చేసుకున్న పాపమని మండల ప్రజలు అంటున్నారు 22,000 మంది ఓటర్లు కలిగిన బొమ్మలరామారం మండలం అధిక మెజార్టీ ఇచ్చిన అభివృద్ధికి మాత్రం చిన్నచూపు చూడడం మండల ప్రజల అసహనానికి దారి తీస్తుంది ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ లో భాగంగా బొమ్మలరామారం మండలం మేడ్చల్ నియోజకవర్గం లో వెళుతుందని సమాచ్నార చెక్కర్లు కొడుతుండడంతో ప్రస్తుతం ఉన్న పాలకవర్గం మండలాన్ని చిన్నచూపు చూస్తుందని మండల ప్రజలు అటు రాజకీయ నాయకులు నిర్మోహమాటంగా అంటున్నారు.......

### నాలుగు లైన్ల రోడ్లతో మండల దశ తిరిగేనా....

బొమ్మలరామారం మండలం మీదుగా ఔటర్ రింగ్ రోడ్ 8 ఎగ్జిట్ కీసర నుండి యాదగిరిగుట్ట వరకు గత ప్రభుత్వం హెచ్ఎండిఏ ప్లాన్ లో భాగంగా నాలుగు లైన్ల రోడ్డును మంజూరు చేసి నిధులు కేటాయించిన ల్యాండ్ ఆక్యువేషన్ లో భాగంగా నిధులు సరిపోకపోవడంతో పాత రోడ్డు వైపే నాలుగు లైన్ రోడ్లను మంజూరు త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని మండల ప్రజలు అనుకుంటున్నారు లైన్ల రోడ్లతో బొమ్మలరామారం మండలం దశ మారుతుందని నాలుగు లైన్ల రోడ్లో భాగంగా కీసరగుట్ట మండలంలోని పర్వతాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న మెట్టు మైస మండల కేంద్రంలో స్వయంభుగా వెలిసిన కొంగుబంగారంగా కొలిచే స్వయంభు అమ్మవారు గట్టు మైసమ్మ దేవాలయం. చీకటి మామిడి గ్రామ రెవెన్యూ పరిధిలో ఎండోమెంట్లో ఉన్న స్వయంభు శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయాలకు కీసర నుండి యాదగిరిగుట్ట వెళ్లే భక్తులు యాదగిరిగుట్ట వారికి వెళ్లి అక్కడ నుండి కొలంపాక లోని జైన్ మందిర్ మరియు పురాతన శివాలయం చూసుకొని తిరుగు ప్రయాణంలో శ్రీ తిరుమలనాథ స్వామి వారి టెంపుల్ బొమ్మలరామారంలోని గట్టు మైసమ్మ తల్లి టెంపుల్ లోని మెట్టు మైసమ్మ టెంపుల్ దర్శించుకుని భక్తులు వెళితే మండలం ఇంకా అభివృద్ధి చెందుతుందని బొమ్మలరామారం ప్రజలు అంటున్నారు.......

### మండలంలోని రాజకీయ నాయకులు కళ్ళు తెరవాలి

: ఎమ్మెల్యే ఎంపీల ఎలక్షన్లలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని సంకల్పంతో పనిచేసే రాజకీయ నాయకులు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్క నాయకుడు పార్టీలకతీతంగా సంకల్పం చేసుకోవాలని మండల ప్రజలు అంటున్నారు అధిష్టానం వరకు మండలంలో ఉండే సహజ సంపదతో ఇతర జిల్లాలను అభివృద్ధి పరుస్తున్నారు తప్ప మండలాన్ని అభివృద్ధి పరుస్తామని ఆలోచన ఉంటే అధిష్టానం ఒప్పించి మంచి కంపెనీలు తెప్పించి మంచి ఉపాధి కల్పిస్తే మండలం అభివృద్ధి తో పాటు గ్రామాల అభివృద్ధితో పాటు కుటుంబాలు అభివృద్ధి చెంది మండలం ముందుకు పోతుందని ఈ దిశగా అడుగులు వేసి స్థానిక ఎలక్షన్లలో విజన్ ఉన్న నాయకులను ఎన్నుకొని మండలాన్ని అభివృద్ధి పరిచే విధంగా చూడాలని మండల ప్రజలు అంటున్నారు..... .

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

ఎఎస్ పి కె.రాహుల్‌రెడ్డి

*భువనగిరి రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త :*



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఏ ఎస్ పి రాహుల్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని అన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని కొనియాడారు. పోలీసుల అమరత్వం నుంచి ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొందాలని పోలీసు అంటేనే పట్టుదల, ఓర్పు, సహనంతో శాంతి భద్రతలు కాపాడేందుకు వారు చేసే కషి మరువలేనిదన్నారు. ప్రజలు శాంతిభద్రతలపై అవగాహన కలిగి ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆపద సమయంలో 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రమేష్‌కుమార్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీ మ్మనారాయణ, ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, సీఐలు చంద్రబాబు, అర్జునయ్య, ఎస్ఐలు మధుసూదన్, లక్ష్మీ మ్మనారాయణ, అనిల్ కుమార్, లక్ష్మీ మ్మ నరసయ్య, యు. నరేష్, జయరాజు, కట్ట శివ శంకర్ రెడ్డి, ఓ సంధ్య, ప్రవీణ్ కుమార్, లక్ష మ్మణ్ పాల్గొన్నారు.

## కోళ్ల ఫారాల దుర్వాసనతో ప్రయాణికుల పాట్లు

*రామన్నపేట అక్టోబర్ 28 ప్రభాతవా*



రామన్నపేట నుండి దుబ్బాక గ్రామం వైపుకు వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న కోళ్ల ఫారాల నుండి తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతుండంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ కోళ్ల ఫారాలు రామన్నపేట, దుబ్బాక రెండు గ్రామాల మధ్య ఉండడంతో ఈ కంపు ఇరు గ్రామాల సమీప వాసులకు వ్యాపించడమే కాకుండా ఈ రోడ్డు వెంట రాకపోకలు సాగించే ప్రయాణికులు సైతం భరించాల్సిన పరిస్థితులు దాపురించాయని పలువురు స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఇక ద్విచక్ర వాహనం నడిపే ప్రయాణికులు మాత్రం ఒక చేత్తో వాహనాన్ని నడుపుతూ మరో చేత్తో ముక్కు మూసుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఇక్కడ ఏర్పడింది. ఈ ప్రాంత పరిసరాలలో వ్యవసాయ భూమిని సాగు చేసుకునే రైతుల బాధలు మాత్రం వర్ణణాతీతమని, కనీసం తమ భూములలో వ్యవసాయం చేసుకునే పరిస్థితులు కూడా లేవని కోళ్ల ఫారాల వ్యర్థాల వాసనలను భరించలేకుండా పోతున్నామని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఈ కోళ్ల ఫారాల యాజమాన్యం మాత్రం కనీస జాగ్రత్తలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో ఈ పరిస్థితులు ఎదురవుతున్నట్లు స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయంపై విచారణ చేపట్టి తగిన చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## మేంథా తుఫాన్ ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా పాలనధికారి తేజస్ నంద్ లాల్



*జాజిరెడ్డిగూడెం అక్టోబర్28(ప్రభాత వార్త)*

జిల్లాలో 48 గంటల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులపై రెండు రోజులు పాటు టార్పలిన్ పట్టాలు కప్పే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ నిర్వాహకులను ఆదేశించారుమంగళవారం ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం, ఎన్ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అర్వపల్లి, వేల్పుచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెంథా తుఫాన్ ప్రభావం జిల్లాలో ఉన్నందున రెండు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి పొలాలు కోయకుండా రైతులు సహకరించాలని, అలాగే ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యపు రాశులపై నిర్వాహకులు టార్పాలిన్ పట్టాలు ఉంచాలని సూచించారు. డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్, ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏ ఓ గణేష్, ఎ ఈ ఓ సత్యం, ఏ పి ఎం రాంబాబు, సెంటర్ ఇంచార్జి విజయ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.